PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment

హైదరాబాదు — గురువారం — 26-8-82 — సంపుటం: 69 — సంచిక: 144 — పుటలు: 6 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
3 మాసములకు	19-50	21-45
6 మాసములకు	39-00	42-90
1 సంవత్సరం	78-00	85-80

ఎన్.టి.ఆర్.తో అధికారుల కుమ్మక్కు—!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 25
హైదరాబాద్ సమీపంలో గల నాదారంలో శ్రీ ఎన్. టి. రామారావు ఎడున్నర ఎకరాల భూమిని అక్రమంగా స్వంతం చేసుకున్నారన్న విషయంలో ప్రభుత్వం వద్ద తగు సమాచారం వున్నదని, ఈ విషయంలో చట్ట ప్రకారం ఆయనపై చర్య తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి ఈరోజు రాత్రి శాసనసభలో ప్రకటించారు.

రెవెన్యూ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెప్పుతూ, శ్రీ రామారావు భూమిని అక్రమంగా స్వంతం చేసుకున్నారని రుజువయితే ఆయన్ను విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

ఒక విషయంలో చట్టాన్ని ఉల్లంఘించి అదే విషయంలో 6 కోట్ల ప్రజల తిప్పను శిరసావహిస్తానని శ్రీ రామారావు అనడం ఆయన చట్టానికి విలువ లేదని అనుకోవడమేనని శ్రీ జనార్దన రెడ్డి అన్నారు.

శ్రీ రామారావు ఒక ముస్లిం భూస్వామి వద్ద కొన్న భూమిలో ఆ భూస్వామికి చెందని కొన్ని భూముల సర్వే నెంబర్లు కూడా వున్నాయని మంత్రి వెల్లడించారు.

శ్రీ రామారావు 1975 లో ముషీరాబాద్ లోగల ప్రభుత్వ భూమిలో 1400 చ. గజాలమ స్థాదియా నిర్మాణానికి తమకు కేటాయించమని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఆ భూమిని 45 రూపాయలకు చదరపు గజం చొప్పున కేటాయించవచ్చునని తిల్లా తిలెక్టర్ సిఫార్సు చేయగా, దానికి చదరపు గజానికి 40 రూపాయలు కూడా ఎక్కువేనని శ్రీ రామారావు అన్నారు. తరువాత ముషీరాబాద్, ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో 1762 చ. గజాల భూమిని తీసుకొని శ్రీ రామారావు అక్కడ స్టుడియోను నిర్మించారు. ఆ స్థలం కేటాయింపుకు ఆయన ప్రభుత్వానికి 10 వేల రూపాయలు మాత్రం డిపాజిట్ చెల్లించారని రెవెన్యూ మంత్రి అన్నారు. ఈ భూమి కేటాయింపుకు సంబంధించిన పైళ్ళను అందుకు సంబంధించిన అధికారులు అర్థాంతరంగా మూసివేశారని, వారిపై తగు చర్య తీసుకుంటామని రెవెన్యూ మంత్రి వెల్లడించారు.

ఫ్యాక్టరీల పునర్వ్యవస్థీకరణకు ఏకసభ్య సంఘాన్ని నియమించామని, ఫ్యాక్టరీ కేంద్రాల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ల నివాసంలోనే కార్యాలయం వుండేట్టి 162 భవనాలు నిర్మిస్తున్నామని, శ్రీ జనార్దన రెడ్డి అన్నారు.

కొత్తగా ఏర్పాటు చేసిన 102 తాలూకాల్లో 91 ఇప్పటికే పని చేస్తున్నాయని, ఇందులో యాభైనాలుగింటిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కూడా తెరిచామని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి గురించి సరైన నష్టపరిహారం చేయడానికి వ్యవసాయ కేంద్రాలను ప్రతి ఏర్పాటు కేంద్రంలోను నెలకొల్పుతామని ఈ కార్యక్రమాన్ని రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో నోటి మాటగా జరిగిన భూముల విక్రయాన్ని క్రమబద్ధం చేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి చెప్పారు.

హరిజనులకు గిరిజనులకు కేటాయించిన వ్యవసాయ భూములను వారు అభివృద్ధి పరచుకునేందుకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందజేసే విషయం ఆలోచిస్తున్నామని రెవెన్యూ మంత్రి చెప్పారు.

పట్టాదారుల పాస్ పుస్తకాలను 78 లక్షల పట్టాదారుల వద్దకు జరిగిందని ఇంకా 80 లక్షల మంది మిగిలి వున్నారని ఆయన అన్నారు.

ఈ పాస్‌పుస్తకాలను తప్పని సరిగా తీసుకోవలసి వచ్చేటట్టు చట్టాన్ని సవరిస్తామని వాటిలోగల లోపాలు తొలగించి, వాటి ఆధారంగా రైతులు బాంకుల నుండి స్వల్పకాలిక రుణాలను తీసుకునేందుకు వీలు కల్పిస్తామని ఆయన చెప్పారు.

కోస్తా ప్రాంతంలో తుఫాను రక్షణ కేంద్రాల నిర్మాణానికి ఒక్కొక్కదానికి రు 2 లక్షలు ఖర్చవుతోందని వాటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేయడానికి ఐరోపా సమాజ్ విభాగం ముందుకు వచ్చిందని ఆయన తెలియజేశారు.

కలైడోస్కోప్

పాపం అబ్బాయి కారుఫాక్టరీ పెట్టాలని ఉబలాట పడుతున్నాడు. కనీసం ప్లాస్టిక్ కారు ఫాక్టరీ అన్నా పెట్టండి!

★ జగన్నాథ రథచక్రాలు

జగన్నాథరథచక్రాలు, పెట్రోలు కోసం పడుపాయి ప్రపంచ రాజకీయాలు పెట్రోలు పెత్తనం అణుశక్తి [illegible] ఆట్లాంటి పెట్రోల్ బోర్డుల ఖండికి ముందు ఖలాదూర్ యూరుగాలనుండి సాగిస్తున్న ఆ వ్యక్తిత్వ లాఘవశకటం మంత్రులు, మహారాజులు కారులు పాపుకొచ్చారు ఎవరు వచ్చినా పోయినా నెమ్మదిగా నెమరువేస్తూ ప్రపంచపనస్యలు పట్టించుకోకుండా మోమోసూ చక్రాలు తిప్పుతూ ఉంటాయి

మహారాజ అల్లాటి జూనియర్ కళాశాల ప్రిన్సిపాలు మోదీనగర్ గారు పి, మోదీ కాలేజి ప్రిన్సిపాలు కొడుకు చదివిపోతే వరామర్శించడానికి కారులో జోరుగా వెళ్ళారు. ఆకారు బోలాపదీంద్ లోపల పొగలు ప్రారంభమయ్యాయి. పక్కకు పోయే ఎద్దుల బండి ఆగింది. లాక్కు పోడానికి బండికాడు కారుడగరకు వెళ్ళికారు అద్దాలు పగలగొట్టి లోపలి వారిని రక్షించి కారును ప్రయాణికులను రక్షించి పిడుడిలా బండిమీద పిలబడి కారును వెనుకకిట్టి లాక్కు పోయారు.

★ శ్రీలంక స్త్రీలంక

శ్రీలంకలో ఆడవాళ్ల ఆధిక్యత మరో వదేళ్లలో పెరిగిపోతుందని మహిళా దానుణాలు మారిపోవలసి వస్తుందని పురుషులు భయపడుతున్నారు. వారు పురుష విమోచన నోద్యమం ప్రారంభపెడవలసి వస్తుంది.

అలా భయపడటంలో తప్పులేదు. ఫుమెన్స్ బూరో అప్పుడే గ్రామాల్లో నాయకురాళ్లను తయారు చేస్తోంది. ఇంతవరకు ఆస్థానంలో పురుషులు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతవరకు మగవారే కీలక స్థానాలన్నీ ఆక్రమించారు. ఇకముందు వారిని పంచి స్త్రీలకు ఆ స్థానాలను ఇవ్వడానికి నిర్ణయించినట్లు బూరో చీఫ్ శ్రీమతి వనితా జయసింహే చెప్పారు.

★ రక్తపు పోటుకి ఇరాన్ మందు

ఇరాన్‌లో రక్తపుపోటుకు కొత్త మందును కనిపెట్టారు. దీనివల్ల రక్త ప్రసారం బాగా సాగుతుంది. గుండె దడను తగ్గిస్తుంది. ఇటువంటి మందు ముందెన్నడూ చెప్పలేదు. ఇదే ప్రథమం. త్వరలోనే ప్రపంచమంతటా అమ్మడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

★ రష్యాలో భారతీయ పుస్తకాలు

రష్యాలో ప్రోగ్రెస్ పబ్లిషర్లు 1954 మంది ఇప్పటివరకు 2 వేల పుస్తకాలు భారతీయులు చదువుకోవడానికి ప్రచురించారు. 2 సంపుటాలలో భారతదేశ చరిత్ర ప్రచురించారు.

మంత్రివర్గంలో త్వరలో తీవ్ర మార్పులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 25:
రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో కొన్ని తీవ్రమైన మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. "హద్దు అను మీరి" వ్యవహరిస్తున్న కొందరు మంత్రులను తొలగించే అవకాశం సయితం ఉన్నదని కొందరు చెబుతున్నారు. కాని ముఖ్యమంత్రి అలాంటి తీవ్ర చర్యకు పూనుకొనక పోవచ్చునని, అయితే కొందరి శాఖలను మార్చడం మాత్రం తప్పదనీ మరి కొందరు అంటున్నారు.

ముఖ్యమంత్రి గత శనివారం, ఆదివారం ఢిల్లీలో ఉండగా, రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతోను, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతోను, అధిష్ఠాన వర్గం సభ్యులతోను సంప్రదించారు. ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా హైదరాబాదులో జరుగుతున్న ప్రదానికి ఢిల్లీలో ఎంత మాత్రం చింత లేదని యీ పర్యటనవల్ల స్పష్టమయిందని ముఖ్యమంత్రి సన్నిహితులు చెబుతున్నారు. శ్రీమతి గాంధీకి ఆదివారం విశ్రాంతి తీసుకొనే రోజు అయినప్పటికి శ్రీ భవనం వెంకట్రామ్‌తో సుదీర్ఘంగా చర్చలు జరపడానికి వీరు ప్రత్యేక ప్రాధాన్యతి ఇస్తున్నారు. మంత్రి వర్గంలో మార్పులు గురించి జరిగిన చర్చలో "మీకు ఇప్పుడు స్వేచ్ఛ లేదా" అని ప్రధానమంత్రి ప్రశ్నించడాన్నిబట్టి ముఖ్యమంత్రికి శ్రీమతి గాంధి పూర్తి మద్దతు ఉన్నట్లు స్పష్టం అవుతోందని అంటున్నారు. పార్టీలోను మంత్రి వర్గంలోను సమర్థవంతమయిన మార్పులు లేవడానికి ముఖ్యమంత్రి ఇప్పుడు శాసనసభ సమావేశం జరుగుతున్నప్పుడు సయితం కొందరు మంత్రులను ఢిల్లీ పిల్చి, అక్కడ నాలుగయిదు రోజులు మకాం చేయడం కూడా అధిష్ఠాన వర్గం విమర్శకు గురయినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మంత్రులు జరిపే పర్యటనలను కూడా ముందుగా ముఖ్యమంత్రికి తెలియజేయవలసిన అవసరం ఉందనీ వీరు అంటున్నారు.

శాసన సభకు ఎన్నికలు సమీపిస్తున్నందువలన, తెలుగుదేశం, ఇతర ప్రతిపక్షాల విమర్శలను ఎదుర్కోవలసి ఉన్నందు వల్లను తమ పార్టీని త్వరితగతిని పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు వీరు చెబుతున్నారు.

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రికి శ్రీమతి గాంధీ అభిప్రాయాలు, అధిష్ఠాన వర్గ సభ్యుల భావాలు స్పష్టమయ్యాయనీ, వాటిని ఆదేశిక సూత్రాలుగా ముఖ్యమంత్రి పాటించగలరని అంటున్నారు.

ప్రత్యేక పార్టీగా రాష్ట్ర లోక్‌దళ్

హైదరాబాద్, ఆగస్టు 25:
జాతీయ స్థాయిలో ఏర్పడిన చీలిక వల్ల ఏర్పడిన రెండు లోక్‌దళ్‌లలో దేనితోనూ పొత్తు పెట్టుకోరాదని ఆంధ్ర ప్రదేశ్‌లోని లోక్‌దళ్ విభాగం నిర్ణయించుకున్నది. పార్టీ రాష్ట్ర కార్యవర్గం మంగళవారం రాత్రి ఈ నిర్ణయం గైకొన్నది.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి, అసెంబ్లీకి రానున్న ఎన్నికల దృష్ట్యా, కేంద్రంలో, లోక్‌దళ్ పరంతోనూ పొత్తు లేకుండా "ఆంధ్ర ప్రదేశ్ లోక్‌దళ్"గా కొనసాగాలని నిర్ణయించినట్లు సమాచారం. ఒక తీర్మానంలో పేర్కొన్నది. ఆంధ్రప్రదేశ్ లోక్‌దళ్‌లో చీలికకు ప్రయత్నించవలదని, రాష్ట్రంలో ఐక్య సంఘటనకృషికి లోబడవలసిందని లోక్‌దళ్ వర్గాలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

బహిష్కరణల ధృవీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 25:
శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వంలోని లోక్‌దళ్ జాతీయ కార్యవర్గం ఖరారం ఇక్కడ సమావేశమై తెలుగు బాబుదారులను బహిష్కరిస్తూ శ్రీ చరణ్ సింగ్ గైకొన్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ధృవపరిచింది.

సమావేశానికి శ్రీ చరణ్‌సింగ్ అధ్యక్షత వహించారు, 45 మంది జాతీయ కార్యవర్గ సభ్యులలో 25 మంది హాజరై నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. యన్. మిశ్రా విలేకరులకు చెప్పారు.

పార్టీమంచి బహిష్కరింపబడిన 29 మందిని కార్యవర్గం పేర్కొన్నది. వీరిలో 15 మంది కార్యవర్గ సభ్యులు. నలుగురు రాష్ట్ర శాఖల అధ్యక్షులు, అయిదుగురు రాజ్యసభలో, మరో అయిదుగురు లోక్‌సభలో సభ్యులు.

పార్టీలో ఇటీవల పరిణామాలను పరిశీలిస్తూ జాతీయ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంలో ఏప్రిల్ చండీఘర్‌లో జరిగిన ప్రతిపక్షాల సదస్సుకు శ్రీ దేవీలాల్, శ్రీ బిజూ పట్నాయక్ మరికొంత మంది హాజరవడాన్ని ప్రస్తావించారు. వారు పార్టీ మంచి తిప్పుకోవడం పార్టీకే మంచిదని పార్టీలో ముఖాత్మత్వం అంత మవుతుందని వ్యాఖ్యానించారు.

పార్టీ మంచి బహిష్కరించబడిన వ్యక్తులల్లో శ్రీయుతులు మధులిమాయే, రవిరే, సత్యనారాయణరెడ్డి, బిజూపట్నాయక్ దేవీలాల్, ఫెర్నాండెజ్, కిష్టారీ తాకూర్, బాలేశ్వర్‌దయాళ్ శారద్ యాదవ్, పురుషోత్తమ్ కౌశిక్ వున్నారు వీరంతా జాతీయ కార్యవర్గ సభ్యులు.

పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్ (శ్రీ గొల్లపల్లి) బీహార్ పార్టీశాఖల అధ్యక్షులు కూడా పార్టీ నుంచి బహిష్కరించబడ్డారు.

రాజ్యసభకు చెందిన శ్రీ సదాశివ భట్నాగర్, లక్ష్మీ మోహన్ నిగమ్ ధనేశ్వర్ మాజీ, యస్. సి. మెహంతి, శ్రీ మహావీర్ ప్రసాద్, లోక్‌సభ సభ్యులు శ్రీ రామ్‌విలాస్ పాస్వాన్, శ్రీ మనోహర్ లాల్ లయానీ, శ్రీ ధనిక్‌లాల్ మండలి, శ్రీ కుంజరామ్ ఆర్య, శ్రీ అశోక్ కుమార్ మేహ బహిష్కరణ జాతీయ కార్యవర్గం ధృవపరిచింది.

రాజధానిలో రాష్ట్రపతికి మనస్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 25:
రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ఇక్కడికి వచ్చినప్పుడు బేగంపేట విమానాశ్రయంలో ఆయనకు మన స్వాగతం లభించింది. గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం, ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. మాధవరెడ్డి కూడా స్వాగతం చెప్పిన వారిలో వున్నారు.

రాష్ట్రపతి విమానం ఇక్కడికి ఒక గంట ఆలస్యంగా సాయంకాలం 4 గంటలకు వచ్చింది.

రాష్ట్రపతికి శ్రీ వెంట్రాం తన మంత్రివర్గ సహచరులను పరిచయం చేశారు. త్రివిధ సైనికదళాల గౌరవ వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు. రాష్ట్రపతి పత్నీతో సుంచి వైమానిక దళం ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. రేపు ఉదయం విమానంలో నాగార్జునసాగర్ వెళ్ళి సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తారు. అటునుంచి తిరుపతి వెళ్ళి తిరుపతి నుంచి శుక్రవారం ఉదయం హైదరాబాద్ వస్తారు. ఆ పిమట ఆయన ఢిల్లీ బయల్దేరి వెడతారు.

రాష్ట్రపతి ఈరోజు సాయంత్రం సికింద్రాబాద్‌లోని వినాయకుడి ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. దేవాదాయ మంత్రి శ్రీ సి. ఎ. చౌదరి, దేవాలయ ట్రస్టీలు రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. రాష్ట్రపతి హుండీలో డబ్బు వేశారు. పూజారులు రాష్ట్రపతిని ఆశీర్వదించారు. రాష్ట్రపతిని చూడటానికి జనం చాలా మంచి గుడిబయట చేరారు.

రాష్ట్రపతి ఈరోజు నాంపల్లిలోని హజ్రత్ యూసఫ్ సాహెబ్ దర్గాను కూడా సందర్శించారు. అక్కడాయనకు పక్కీబోర్డు అధ్యక్షుడు సాదాహుసేన్, ఒరిస్సా మాజీ గవర్నర్ శ్రీ అక్బరీ అలీఖాన్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

దర్గాలోని మతాధికారి రాష్ట్రపతికి తలపాగాను బహూకరించారు. రాష్ట్రపతి కానీపు ఖాతి కూడా విన్నారు. దర్గా పద్ద కూడా వేలాదిగా జనం చేరి హర్షధ్వానాలు చేశారు.

శ్రీ జైల్‌సింగ్ రాష్ట్రపతి పదవి నలంకరించాక హైదరాబాదుకు రావడం ఇదే మొదటిసారి.

రాష్ట్రపతి బుధవారం సాయంత్రం నాంపల్లిని యూసుఫాయిన్ దర్గాను, బిర్లామందిరాన్ని సందర్శించారు. ది లీ ఖుషా అతిథ్యగృహంలో ఉర్దూ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

రాష్ట్రపతి గౌరవార్థం గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం రాజ్‌భవనంలో విందు ఇచ్చారు. రాష్ట్రపతి బుధవారం రాత్రి విడిదిచేశారు.

రాష్ట్రపతి గురువారం ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటలమధ్య గౌరిగిడా సికింద్రాబాద్ గురుద్వారాలను సందర్శిస్తారు. అటుమంచి తొమ్మిదిన్నరకు వైమానికదళం ప్రత్యేక విమానంలో నాగార్జున సాగర్ వెడతారు. సాయంత్రం 3-40 గం. ఆం ప్ర. సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 4.15 గంటలకు విమానంలో అటు మంచి తిరుపతి వెడతారు. ఆ రాత్రి ఎనిమిది గంటలకు తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటారు. రాత్రి అక్కడే శ్రీ పద్మావతి అతిథి గృహంలో బసచేస్తారు.

మర్నాడు ఉదయం ఐదు గంటలకు స్వామి అభిషేకానికి హాజరవుతారు. ఉదయం తొమ్మిది గంటలకు విమానంలో తిరుపతి నుంచి బయల్దేరి హైదరాబాద్ వస్తారు. బేగంపేట విమానాశ్రయంలో గంటసేపు విశ్రాంతి తీసుకొని 11.10 గంటలకు విమానంలో ఢిల్లీ బయల్దేరి వెడతారు.

అంజయ్య జి. ఓ. లకు మంగళహారతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 25:
దేవాదాయశాఖకు సంబంధించి ముఖ్యమంత్రిగా తాను జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయడంలేదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ఫిర్యాదుచేశారు. రెవెన్యూ, ఆర్థిక, అటవీ, దేవాదాయ శాఖలపద్దులపై చర్చలో శాసనసభలో బుధవారం మాట్లాడుతూ తమిళనాడులోని శ్రీరంగ దేవాలయ పునర్నిర్మాణానికి తాను ముఖ్యమంత్రిగా ప్రకటించిన ఆర్థిక సహాయం ఇవ్వడానికి నిధులు లేవని ప్రభుత్వం చెప్పడం శోచనీయమని శ్రీ టి. అంజయ్య అన్నారు.

"శ్రీరంగ దేవాలయానికి రు. 9 లక్షల విరాళం ప్రకటించాను. అందులో ఐదు లక్షలు అప్పుడు ఇచ్చేశాం. ఇంకా నాలుగు లక్షలు ఇవ్వవలసి వుంది కాబట్టి ఇప్పుడాయనకి సర్వ శ్రేయోనిధిలో డబ్బులు లేవని చెబుతున్నారు. తమిళనాడులోని గుడి అని డబ్బులు లేవంటే ఎలా? మన తిరుపతి కోసం వాళ్ళు ఎంత చేయడంలేదు?" అని ఆయన ప్రశ్నించారు.

శ్రీరంగం దేవాలయానికి ఒక గోపురాన్ని మైసూరు ప్రభుత్వం కట్టిస్తున్నది, మరొక గోపురాన్ని తమిళనాడు ప్రభుత్వమే నిర్మిస్తున్నది. ఇంకొక గోపురం నిర్మాణానికి మన సంస్థ సంసిద్ధత ప్రకటించాం. ఆ దేవాలయానికి 3000 ఎకర్ల క్రితం పుణ్యదులు వేసింది కూడా ఆంధ్ర రాజులే.

కాని ఇవేవి పట్టించుకోకుండా కేవలం నేను ఈ జీవోలు ఇచ్చినవి ప్రభుత్వం వాటిని అమలు చేయకపోతే నాకు బాధ కలుగుతుంది. నేను ఇచ్చిన జీవోలు అమలు చేయకుండా, నేను ఇవ్వనివిమటుకు అమలు చేస్తున్నారని శ్రీ అంజయ్య ఆరోపించారు.

దేవాదాయశాఖ అభివృద్ధికి మన రాష్ట్రంలో చాలా అవకాశాలు వున్నాయి, కాని అలా అమలు చేయడం లేదు, అర్చకుల శాఖకున్న ప్రత్యేక పోలీసు వ్యవస్థ మాదిరి దేవాలయాలకు కూడా ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేయాలని నేను భావించాను.

దేవాలయాల భూములు అమ్మి యాత్రికుల సౌకర్యాలకు ఖర్చు చేయాలని అనుకున్నాం. యాత్రికులకు నీటి వసతి, నత్రాలు ఏర్పాటు చేయాలి. మన రాష్ట్రంలో దేవాలయాలకు చాలా నిధులున్నాయి, వాటిని జీర్ణ దేవాలయాల ఉద్ధరణకు ఖర్చు పెట్టాలని ఆయన సూచించాడు.

నిధులను ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టేలాగం వుండదు. వాటిని ప్రజాహిత కార్యక్రమాలకు వినియోగించాలి. ఇంజనీరింగ్, వైద్య కళాశాలలు పెట్టాలి.

"ముఖ్యమంత్రి దిష్టుణ్ణి నమ్మితారో లేదో తెలియదు, నేను మాత్రం నమ్ముతాను అందుకే చాలా గట్టి చర్యలు తీసుకున్నాను. పూజారులు, అర్చకులకు ప్రావిడెంట్ ఫండ్ వంటి సదుపాయాలు కల్పించాలనుకున్నాను. కాని అలా కాలేదు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు అమలుకాకపోతే ఎలా!" అని శ్రీ అంజయ్య అన్నారు.

ఎన్. జి. ఓ.లకు మరో వాయిదా డి. ఏ.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, ఆగస్టు 25:
రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి మరో వాయిదా కరువుభత్యాన్ని క్యుములేటివ్ రేట్ల ప్రకారం 1982 ఏప్రిల్ 1 వ తేదీనుండి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు బుధవారం ఉదయం కాసనసభలో ఈ విషయం ప్రకటించారు.

నెలసరి జీతం రూ. 640 తక్కువ వున్నవారికి క్యుములేటివ్ రేట్ల ప్రకారం 40 శాతంవంతున అదనపు కరువు భత్యం చెల్లించబడుతుంది. రూ. 640 మించి వేతనం పొందేవారికి 32 శాతం క్యుములేటివ్ రేట్ల ప్రకారం అదనపు కరువు భత్యం చెల్లిస్తారు. అయితే ఇది కనీసం రూ. 256 తక్కువ కాకుండాను, గరిష్ఠ స్థాయిలో రూ. 480 మించకుండాను వుంటుందని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కట్టించే రేట్ల నమునరించి. త్రివత్సర సంఘం 1976 లో చేసిన సిఫార్సుల నమునరించి ఆంధ్రప్రదేశ్‌లోని డిగ్రీ కళాశాలల్లోని బోధన సిబ్బందికి పనిచేసిన వేతనాల ప్రకారం మరో వాయిదా కరువుభత్యం చెల్లించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

1976 లేదా, 1978 లో పనిచేసిన వేతనాల ప్రకారం. విశ్వవిద్యాలయాలు, విశ్వవిద్యాలయ కేంద్రాలలో బోధన, బోధనేతర సిబ్బందికి పైవిధంగా అదనపు కరువుభత్యం చెల్లించవలసిందిగా ప్రభుత్వం వలహా ఇచ్చింది.

(—వ పేజీ చూడుడు)

భారత్ నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 25
కారకోరం రోడ్డుపై కుంజెరాబ్ కనుమ గురించి పాకిస్తాన్‌తో ఒప్పందం చేసుకున్నందుకు భారత్ చైనాకు కూడా నిరసన తెలియ జేసింది. ఈ విషయంలో పాకిస్తాన్‌కు మంగళవారంనాడు నిరసన తెలియజేయడం జరిగింది.

ఆంధ్రపత్రిక
29-8-'82 ఆదివారం అనుబంధంలో
ప్రత్యేక ఆకర్షణలు
రు. 5250 ల బహుమతులు పొందిన
వ్యాస పోటీ ఫలితాలు
"నేటి వనితల ప్రధాన సమస్యలు-వాటి పరిష్కారం"
రు. 1000 లు పొందిన తొలి బహుమతి
వ్యాసం, రచయిత్రి పరిచయం.
* * * * *
సోవియట్ యూనియన్‌లో
మరిచిపోలేని 12 రోజులు
'రష్యా యాత్రానందం'
'వీరాజీ' పర్యటనానుభవాల సీరియలు
మిగతా శీర్షికలన్నీ + అనేక చిన్న చిన్న నూతన ఆకర్షణలు. మీ కాపీకై ఏజెంట్‌కి ముందుగా చెప్పి వుంచండి!

ఉపాధ్యాయురాలి సస్పెన్షన్ పైదర్యాప్తు

హైదరాబాదు, ఆగస్టు. 25:

కరీంనగర్ జిల్లా గోదావరి ఖనిలో సేక్రెడ్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న శిక్షణ పొందని ఉపాధ్యాయిని కుమారి వి.ఎస్.యశోదను ఆగస్టు 4న పాఠశాల కరస్పాండెంటు సస్పెండ్ చేశాడు. రాష్ట్రపాఠశాలవిద్యాశాఖ డైరెక్టర్ ఈవిషయమై దర్యాప్తుకు ఆదేశించారని శాసనసభలో విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ.ఎస్. అల్వార్‌దాస్ ప్రకటించారు.

ఈ ఉపాధ్యాయురాలిని మతం మార్చుకోవలసిందిగా పాఠశాల యాజమాన్యా వర్గం వారు వత్తిడి చేశారని ఆమె తొంగక పోవడంతో సస్పెండ్ చేశారని వడ్డూరు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

ఒక వ్యక్తియొక్క మత సరమైన స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకున్నందుకు పాఠశాల యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవలసి వారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

దర్యాప్తు నిష్పక్షపాతగా జరగ్య రీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు.

శ్రీ దాస్ వివరాలను తెలియజేస్తూ ఈ ఉపాధ్యాయురాలు సుశిక్షితురాలు కాక పోయినప్పటికి పదవిలో కొనసాగడానికి తగు శిక్షణ పొంది ఉన్నదని చెప్పారు. 1977 వ సంవత్సరానికి ముందే ఆమె ఉపాధ్యాయురాలిగా నియమింపబడినందున శిక్షణ పూర్తి చేయడానికి ఆమెకు అనుమతి ఇవ్వబడిందని ఆయన తెల్పారు.

1979 80 లో ఆమె హైదరాబాదులోని సమగ్ర కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్‌లో చేరి కోర్స్ పూర్తి చేసింది.

అయితే ఆమె ఇంకా పరీక్ష పాస్ కావలసి ఉన్నది.

1982 మే 14వ ఆమె ఉపాధ్యాయురాలిగా పని చేయడానికి అర్హురాలు కాదని. పాఠశాల చివరి దినం అంటే ఏప్రిల్ 23వ ఆమె హాజరు కాలేదని ఆమెకు ఇంకా పనిచేయడానికి ప్రధానోపాధ్యాయురాలు ఆమెకు చెప్పింది.

జూన్ 17వ ప్రధానోపాధ్యాయురాలు ఆమెపై ఎవిమిది ఆరోపణలు చేస్తూ సంజాయిషీ చెప్పవలసిందిగా నోటీసు జారీ చేసింది.

పాఠశాల తెరిచాక మొదటి రోజున ఈ ఉపాధ్యాయురాలుపిలి వెళ్లినప్పటికి ఆమెను సంతకంచేయనివ్వలేదని తెలుసున్నదని, ఉపాధ్యాయ ప్రతిపత్తి ఉద్యోగంతో ఆమెను సంతకం చేయనిచ్చారని, కాని ఆమెకు పనేమీ ఇవ్వలేదని మంత్రి చెప్పారు.

ఆగస్టు 4వ కరస్పాండెంటు ఆమెను సస్పెండుచేశారని మంత్రి తెల్పారు.

కుమారి యశోద విజ్ఞప్తి చేసుకోవడంతో 23వ తేదీన పాఠశాల విద్యాశాఖ డైరక్టరు ఈ కేసును దర్యాప్తు చేసి నివేదిక సమర్పించవలసిందిగా కరీంనగర్ జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. అంతకుముందే, జూలై 22వ జిల్లా విద్యాశాఖాధికారి పెద్దిపల్లి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసరును దర్యాప్తు జరిపి నివేదికను సమర్పించవలసిందిగా కోరారు నివేదికకోసం చూస్తున్నామని శ్రీ దాస్ తెల్పారు.

శాసనసభలో గందరగోళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25

ప్రకాశం జిల్లా, వర్చూరు తాలూకా అన్నంబొట్ల వారి పాలెంలో బోగస్ గృహ నిర్మాణ పథకం పేరుతో గ్రామంలోని పంచమ్మలు కౌలుదారు అధీనంలోవున్న భూమిని గృహనిర్మాణం కోసం కాజేయాలనే ప్రయత్నం పట బుధవారం ఉదయం శాసనసభలో తీవ్ర గందరగోళం జరిగింది.

ఈ భూమి విషయంలో కలెక్టరు నివేదికను అమలుచేయాలని కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీ మదుకూరి నారాయణరావు. శ్రీ అక్కిరాజు వాసుదేవరాజుతోసహా, ప్రతిపక్ష సభ్యులంతా గట్టిగా వాదించారు.

ఈ సందర్భంగా శ్రీ ఎస్. చంద్రమౌళి (జనతా) ప్రభృతులు అడిగిన ప్రశ్నకు, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె. కేశవరావు యిచ్చిన సమాధానం ప్రతిపక్ష సభ్యులనుగ్రహావేశపరచివేసింది. సభ్యులు ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం ముందుకు సాగేట్లు తోడ్పడాలని తాత్కాలిక సభాపతి శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి పదేపదే విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిక స్పష్టంగా వుందని, ఈ వ్యవహారాన్ని ఆమూలాగ్రం దర్యాప్తు చేయించవలసిందని, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ కేశవరావు ఆదేశించారు.

కలెక్టర్ నివేదికను ప్రభుత్వం అమలుచేయదని సందేహం ఎందుకు సభ్యుల్లో ఏర్పడుతున్నదో తెలియడం లేదని శ్రీ కేశవరావు ఎదురుదాడి పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రికి ఆసక్తి వున్నందున, కలెక్టర్ నివేదిక అమలు కావడం లేదని జనతా నాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి ఆరోపించగా, అందులో వాస్తవం లేదని శ్రీ కేశవరావు అన్నారు.

ఈ ప్రశ్నను వాయిదా వేయాలని ప్రతిపక్ష సభ్యులు పదేపదే వాదించారు, ముఖ్యమంత్రి సభలో వుండగా దానిని చేపట్టాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. సమస్య ఒక కొలిక్కి రాక పోవడంతో ఈ సందర్భంలో నాలుగైదు రోజుల్లోముఖ్యమంత్రిచే ప్రకటనచేయించగలమని తాత్కాలిక సభాపతి శ్రీ ఈశ్వరరెడ్డి ప్రకటించిన పిదప సభ సద్దుమణిగింది.

సహకార గృహనిర్మాణ సంఘం బోగస్ సంస్థ అని, కౌలుదారుకు ఆ భూమి దక్కకుండా చేయడానికి ఇదొక కుట్ర అని, కలెక్టర్ నివేదికను అమలు చేయాలని శ్రీ జె. ఏ. నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు, జనతా నాయకుడు శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి అంతకు ముందు వాదించారు. ఆ సంఘం లెక్కలు ప్రకారం ఇళ్ళు లేని వారి ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని వారు కోరారు.

కౌలుదారుకు రక్షణ కల్పించాలని సి. పి. ఐ. నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు సి. పి. ఎం. సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి కోరారు.

సాంకేతిక మునుగు కింద ఈ వ్యవహారం వెనక్కి పెట్టాలని మంత్రి చూస్తున్నారని, లోకదళ్ నాయకుడు శ్రీ గొట్టిపాటి లచ్చన్న ఆరోపించారు.

కౌలుదారుకు పోలీస్ రక్షణ కలుగచేయాలని డాక్టర్ సజ్జా చంద్రమౌళి (జనతా) విజ్ఞప్తి చేశారు.

ఈ భూమిని సేకరించ వలసిందిగా ముఖ్యమంత్రి ఒత్తిడి చేస్తున్నారని శ్రీ జైపాల్‌రెడ్డి ఆరోపించారు.

శ్రీ అక్కిరాజు శ్రీనివాసదేవరావు (ఇం. కాం) మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిక స్పష్టంగా వుందని దానిని అమలు చేయాలని సూచించారు.

ప్రభుత్వం చట్టబద్ధంగా విర్జయం గైకొనగలదని మంత్రి శ్రీ కేశవరావు అన్నారు. కౌలుదారు భూమి అయినా ఎందుకు స్వాధీనం చేసుకోరాదని ఒక దశలో శ్రీ కేశవరావు అనగా. ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆక్షేపణ తెలియజేశారు.

మరో 96 మంది హర్యానా పోలీసుల బర్తరఫ్

చండీగఢ్, ఆగస్టు 25:

హర్యానా ప్రభుత్వము నేడు మరో 96 మంది సాయుధ పోలీసు కానిస్టేబుల్స్‌ను, జిల్లా పోలీసులను బర్తరఫ్ చేసింది

వీరితో ఇంతవరకు బర్తరఫ్ అయిన వారి సంఖ్య 389 కి పెరిగింది.

నేడు బర్తరఫ్ చేయబడిన వారు వంచ్‌కులా దగ్గర "రాస్తారోకో" ఆందోళనలోను ప్రదర్శనలలోను పాల్గొన్నవారని ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ విలేకరుల సమావేశంలో చెప్పారు.

బొంబాయి హైకోర్టు తీర్పు

నుహారాష్ట్ర పోలీస్ కర్మచారి సంఘ జన నాయకుడు శ్రీ టి. బి. మానే, సర్వీసునుంచి తొలగించబడిన రోజు 22 మంది బొంబాయి పోలీస్ కానిస్టేబుళ్లను క్వార్టర్లనుంచి ఖాళీ చేయిడాన్ని నిలుపు చేసూ బొంబాయి హైకోర్టు ఉత్తర్వు చేసింది. బొంబాయిలో పోలీసుల ఆందోళన అనంతరం, ఈ సంఘటనకు ప్రభుత్వం గురియై రద్దు చేసింది.

శ్రీ మానే తన పిటిషన్‌లో సర్వీసునుంచి తనను బర్తరఫ్ చేయడాన్ని కూడా సవాలు చేశారు.

ఇది ఇలా వుండగా. నగరంలో శాంతి భద్రతల రక్షణకు ఈ నెల 18 న పిలిపించిన సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 25.

హైదరాబాద్ మార్కెట్‌లో దరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం :	
మసూరి పాతవి	రు. 320.00
సాంబారు పాతవి	రు. 335.00
హంస పాతవి	రు. 240.00
హంస కొత్తవి	రు. 230.00
గోధుమలు విస్కి	రు. 290.00
శనగపప్పు	రు. 180.00
పెసలు	రు. 320.00
శనగలు	రు. 355.00
జొన్నలు తెలంగాణ	రు. 220.00
వచ్చిన	రు 160.00
మొక్కజొన్నలు లోకలి	రు. 150.00
రాగులు	రు. 127.00
సజ్జలు	రు. 135.00
అముదాలు	రు. 365.00
మామిడిపప్పులు	రు. 700.00
మిర్చి మేలిరకం	రు. 900.00
బోల్డిపి	రు. 780,00
పసుపు కొమ్ములు	
పొడిగల	రు. 480.00
పొడుగుగల	రు. 380.00
దర్లిపొడులు	రు. 90.00
ధనియాలు	రు. 550.00
చింతపండు	రు. 785.00
బెల్లం	
ఆనకాపల్లి రకం	రు. 280.00
సికాకుళం రకం	రు. 185.00

10 కిలోల కూరగాయల ధరలు:

నల్లిమండి :	
టమాటోలు	రు. 12.50
బెండకాయలు	రు 11.00
వంకాయలు	రు. 11.00
పచ్చిమిర్చి	రు. 9.00
హిస్సాంగంజి—	
బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 16.00
బెండకాయలు	రు. 10.00
వంకాయలు	రు. 10.00
పచ్చిమిర్చి	రు. 9.00

వెండి, బంగారు ధరలు

బొంబాయి, ఆగస్టు 25

వెండి ప్రారంభధర	రు. 675.00
ముగింపు ధర	రు. 2680.00
గాండధు బంగారం	
ప్రారంభ ధర	రు. 1675.00
ముగింపు ధర	రు. 1685.00
22 కారట్ల బంగారం	
ప్రారంభ ధర	రు. 1535.00
ముగింపుధర	రు. 1545.00



ఓ పెన్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం: కౌన్సిల్లో ఆక్షేపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 25:

శాసన మండలిలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయ బిలును ప్రవేశ పెట్టబడుతుండగనే, ఆ విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను సభ్యులకు పంపడం పట్ల, శాసన మండలిలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం పేర ఆహ్వాన పత్రికలు వచ్చాయని, సభా గౌరవాన్ని కించపరచే ఈ అనౌచిత్య చర్యకు ఆయన సభకు క్షమాపణ చెప్పాలని వారు కోరారు. విద్యామంత్రి శ్రీ కె. కేశవరావు జోక్యం చేసుకుంటూ, సభా గౌరవాన్ని కించపరచాలని గాని, సభకు ఉన్న హక్కులను తగ్గించాలని గాని ప్రభుత్వం ఆహ్వాన పత్రికలు పంపలేదని స్పష్టీకరించారు, బిల్లును ఆమోదించాక గాని, ప్రోరోగ్ చేయడానికి గాను సభకు సంపూర్ణ అధికారం ఉన్నది. బిల్లును సభలో ప్రవేశ పెట్టకముందే రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ విశ్వ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తమకు ఆహ్వాన పత్రికలు ఈ ఉదయమే వచ్చాయని, సభ బిలును ఆమోదిస్తుందో, ప్రోరోగ్ చేస్తుందో తెల్పకముందే ఆహ్వాన పత్రికలు పంపడంలో ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి అని ఆయన కోరారు

మామూలుగా బిల్లును రెండు సభలు ఆమోదించిన తర్వాత దానికి గవర్నరు రాష్ట్రపతి ఆమోదముద్రవేయడానికి అది పంపబడుతుంది శ్రీ యజ్ఞ నారాయణ అన్నారు. అసలు ఈ బిల్లును ప్రవేశ పెట్టడంలో ప్రభుత్వం ఎందుకు ఇంత తొందరపడ్తున్నది. మనదేశంలో ఇంత వరకు ఇలువంటి విశ్వవిద్యాలయం లేదని ఇంగ్లండులో పనిచేస్తున్నామని ఇటువంటి విశ్వవిద్యాలయంగురించి సమగ్ర సమాచారం తమకు అందచెయ్యలేదని ఆయన అన్నారు.

బిల్లుకు సవరణలు ప్రతిపాదించడానికి కూడా తగు సమయం సభ్యులకు ఇవ్వలేదని శ్రీ మాణిక్యరావు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఇంత త్వరపడి. ఈ విశ్వ విద్యాలయానికి ప్రారంభోత్సవం జరిపించడం, 7 "గుమ్మడి కాయలు దొరికి నప్పుడు తడిసం పిటినట్లు." ఉన్నదని శ్రీ సుంకర సత్యనారాయణ అన్నారు. తర్వాత విద్యామంత్రి బిలును సభలో ప్రవేశ పెట్టారు.

ఈ బిల్లును రెండుసభలూ ఈ రోజు ఆమోదించాయి.

సెప్టెంబరు 3న పత్రికల బంద్

న్యూఢిల్లీ, ఆగస్టు 25:

విశాదాస్పదమైన బిహార్ ప్రెస్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పాత్రికేయులు సాగిస్తున్న ఆందోళనలో భాగంగా సెప్టెంబర్ 3న దేశవ్యాప్తంగా సమ్మెకు పాత్రికేయుల సంస్థల సంయుక్త కార్యాచరణ సంఘం పిలుపు ఇచ్చింది.

సెప్టెంబరు 3వ తేదీన ఉదయం 8 గంటలనుంచి 24 గంటలపాటు సాగే ఈ సమ్మెలో వార్తాపత్రికల సిబ్బందితోపాటు వార్తా సంస్థల సిబ్బంది కూడా పాల్గొంటారు.

బీహార్ ప్రెస్ బిల్లును ఉపసంహరించుకోవాలని వార్తాపత్రికా సంస్థలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వంగానీ, బీహార్ ప్రభుత్వంగాని పట్టించుకోనందుకు సంయుక్త కార్యాచరణ సంఘం విచారం వ్యక్తంచేసింది. తమిళనాడు, ఒరిస్సా, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాల్లోని పత్రికా వ్యతిరేక చట్టాలనుకూడా రద్దు చేయాలని కార్యాచరణ సంఘం డిమాండ్ చేసింది.

ఇది ఇలా వుండగా, బీహార్ బిల్లుకు వ్యతిరేకంగాదేశంలోవివిధ ప్రాంతాల్లో పాత్రికేయుల ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. ఐజీపుర్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నిజాన్ని పై మేరకు ఆ రాష్ట్రంలో పత్రికా ప్రచురణ కరలు బుధవారంనాడు పత్రికలు ప్రచురించలేదు. దాదాపు వందమంది పాత్రికేయులు బీహార్ బిల్లుకు వ్యతిరేకంగా మౌనంగా ప్రదర్శన జరిగారు.

అరుణాచల్ ప్రదేశ్ పాత్రికేయులు పాట్నాలో పాత్రికేయులపై లాఠీచార్జీని ఖండిస్తూ తీర్మానం చేశారు.

భారతీయ భాషా పత్రికల సంఘం బీహార్ బిల్లును విమర్శిస్తూ ఒక ప్రకటన చేసింది.

రాయపూర్, పూరంగాబాద్, కొల్హాపూర్, త్రివేంద్రంలలో ప్రదర్శనలు జరిగాయి.

అఫ్రికా ప్రజలకు భారత్ మద్దతు

మపూటో, ఆగస్టు 25

మొజాంబిక్ తరిపర దేశాలు తమ సమస్యల పరిష్కారంలో నిమగ్నమై వుండగా ఈ దేశాల స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతూ వున్నాయని, ఈ ప్రయత్నాలు అంతం కావలసిన అవసరమున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

మాడిషస్‌లో అధికార పర్యటన ముగించుకున్న శ్రీమతి గాంధీ మొజాంబిక్ రాజధాని మపూటోకు బుధవారం నాడు వచ్చారు. మొజాంబిక్‌లో ఆమె 3 రోజులు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో శ్రీమతి గాంధీకి దేశాధ్యక్షుడు సమోరా మైకేల్ స్వాగతం చెప్పారు.

ఆ తరవాత ఆయన ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ మొజాంబిక్‌ను భారత్ బలపరుస్తున్నదని, ఈ దేశ ప్రజల సాహసాన్ని దీక్షను ప్రశంసిస్తున్నదని ప్రధాని అన్నారు.

గడిచిన దశాబ్దంలో హిందూ మహాసముద్రం క్రమక్రమంగా సైనిక మండలం అయిపోవడం బాధాకరంగా వున్నదని, ఈ సముద్రం శాంతి మండలం కావాలన్నది. తీరిన దేశాల ఆకాంక్ష అని ప్రధాని అన్నారు.

అభివృద్ధి సాధించడం అనేది ఈ రోజున్న సైనిక అర్థిక పరిస్థితివల్ల చాలా కష్టమవుతోందని ప్రధాని అన్నారు. కొంత కాలం క్రితం ఏ ముడి సరుకు ధర పెరగడం, ఇప్పుడు భారత్ పొరుగు ప్రాంతంలోకి అధునాతన ఆయుధాలు రావడం కారణంగా భారత్‌లో అభివృద్ధి కుంటుపడుతోందని ఆమె చెప్పారు.

శాంతి అవసరమని, అదిలేనిదే వర్ధమాన దేశాలు దారిద్ర్యాన్ని దాటి ఆర్థికాభివృద్ధి సాధించలేవని అన్నారు

త్వరలోనే దక్షిణ ఆఫ్రికాలో అణుచివేత అంతమొంది అన్ని జాతులకు సమానావకాశాలు లభించగలదన్న ఆశాభావాన్ని శ్రీమతి గాంధీ వ్యక్తం చేశారు. నమీబియా స్వాతంత్ర్యం విషయంలో భారత్ అండ ఎప్పుడూ వుంటుందని ఆమె హామీ ఇచ్చారు. శ్రీమతి గాంధీ ఇక్కడికి రాగానే అధికారికి వర్చలకు ముందే అధ్యక్షుడితో ఒకసారి మాట్లాడారు. ఆ సందర్భంలో ఆమె పిలుదార్యం లోను, ఆఫ్రికా సమైక్యతా సంస్థలోను చేరికలను, ఒకరిపై ఒకరికి అనుమానాలను సృష్టించే ప్రయత్నం జరుగుతోందని, దీన్ని నమ్మ చేయాలని అన్నారు

భారత్ - మొజాంబిక్ మధ్య సహకారం ప్రపంచ శాంతికి దోహదం చేస్తుందని పరస్పరం ప్రయోజనకరంగా వుండాలని అన్నారు.

మొజాంబిక్‌కు ఇంతకు ముందే భారత్ వ్యవసాయ నిపుణులు వచ్చారని త్వరలో పారిశ్రామిక నిపుణులు కూడా వస్తారని ఆమె అన్నారు. ఉభయ దేశాల సమస్యల్లో సాహచర్యత వున్నదని ప్రధాని అన్నారు

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షత గురించి ప్రస్తావించి ఇవాళ జింబాబ్వే స్వాతంత్ర్యదేశం నమీబియాకు కూడా స్వాతంత్ర్యం తప్పక వస్తుంది అని ఆమె అన్నారు.

అగ్రరాజ్యాల తిప్ప: భారత్, మారిషస్ ఆందోళన

పోర్ట్‌లూయీ, ఆగస్టు 25

హిందూ మహాసముద్రంలో అగ్రరాజ్యాలు తమ ప్రాంతపు దేశాల అధిపతులకి విరుద్ధంగా సైనికంగా తిష్ఠవేయడం పట్ల భారత మారిషస్‌లు తీవ్ర ఆందోళన వ్యక్తపరచాయి.

శ్రీమతి ఇందిరా గాంధీ మారిషస్ పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో నిమిత్త సర్వ ప్రతిపత్తి సత్తా తీర్మానం ప్రకారం తమ ప్రాంతాన్ని శాంతి మండలంగా రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆ పత్రికలు గురించి రెండుదేశాలు నొక్కి చెప్పాయి.

హిందూమహాసముద్రం సైనిక స్థావరంగా మార్చడం పట్ల అనుమానాలు సందేహాలు వ్యక్తమవుతాయి. భారత్ మారిషస్ దగ్గర సాన్నిహిత్యాన్ని భారత్ గుర్తించిందని శ్రీమతి గాంధీ చర్చలలో వివరించారు.

"చర్చలు పరస్పర అవగాహనతో సాగాయి. సుహృద్భావం కావచ్చింది. అణ్వస్త్రాల ఉనికి ఆయుధపోటీ మానవాళిమనుగడకే తీవ్ర ప్రమాదం. అణ్వస్త్ర యుద్ధవిరామానికే నిలుయుధీకరణరంగంలో అత్యముఖ్యమయిన అంశం ఎట్టిపరిస్థితులలో అణ్వస్త్రాలను వాడమని అణ్వస్త్ర రాజ్యాలన్నిటి చేత హామీ పొందడానికి చట్టరీత్యా అంతర్జాతీయస్థాయిలో ఏర్పాటు జరగాలి

అణ్వస్త్రాల ఉత్పత్తి నిలివేయాలి. వాటిని తయారుచేయడానికి ఉపయోగపడే పదార్థాల ఉత్పత్తిని బాగా కోసివేయాలి అన్నకాల అణ్వస్త్ర పాటవ పరీక్షలను పెంటనే ఆపివేయాలి. ఇందుకు సంబంధించి ఒక సమగ్రమయిన వ్యవస్థ ఏర్పడాలి.

నిబంధనలకి ఉభయ ప్రధానులు కట్టుబడి వున్నట్లు పునరుద్ఘాటించారు. వర్ధమాన రాజ్యాల పురోభివృద్ధికి ఇది చాలా ముఖ్యమని భావించారు, రెండు దేశాలమధ్య సంబంధాల అభివృద్ధివల్ల ఉభయ నాయకులు సంతృప్తి వెల్లడించారు. పరిశ్రమలు చమురు అన్వేషణ, శుద్ధిచేయడం, శాస్త్రవిజ్ఞాన పరిశోధనా రంగాలలో సహకారం విస్తరణకు అవకాశాలున్నవని ఉభయులు అంగీకరించారు.

భారత-మారిషస్ సమితి సంఘం త్వరలో సమావేశమై సహకారం విస్తరణకు ఏరంగాలలో అవకాశాలు వున్నదీ వరిశీలిస్తుంది,

ఇటీవల ఎన్నికలలో శ్రీ అనిరుద్ధ జగన్నాథ్ నాయకత్వానగల పార్టీ అత్యధిక సంఖ్యాబలంతో గెలవడం పట్ల శ్రీమతిగాంధీ తమహర్షం వెల్లడించారు, రెండుదేశాల సంబంధాలు వృద్ధి చెందగలవని జగన్నాథ్ తమ ఆశాభావం వ్యక్త పరచారు.

ఇస్రాయెలి దురాక్రమణమూలంగా ఎర్రసముద్రంలో ఏర్పడిన విషమపరిస్థితిపట్ల ఉభయులు తీవ్రాందోళన వ్యక్తం చేశారు లెబనాన్ మంచి ఉద్రాయెలి వైఖరి పూర్తిగా ఉపసంహరించుకోవాలని సూచించారు.

ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదన్న సూత్రం పట్ల ఉభయులు దృఢవిశ్వాసం వ్యక్తంచేశారు. ఆఫ్గనిస్థాన్ సమస్యకు రాజకీయ పరిష్కారం కుదరాలని, ఆదేశపు నిబంధ ప్రతిపత్తిని గౌరవించాలని కోరారు,

నమీబియా 1983 ప్రారంభంలో భద్రతామండలి తీర్మానాను గుణంగా స్వాతంత్ర్యం పొందగలదన్న ఆశను వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికా జాతి వివక్షతను ఖండించారు. సంకల్ప-పేదరాజ్యాల మధ్య సంబంధాలలో స్తంభన పట్ల విచారం వెల్లడించారు.

వర్ధమాన రాజ్యాలమధ్య ఆర్థిక సహకారం ఒక ప్రయోజనకరమయిన వ్యాపారి వర్గంగా కనుక సమిష్టిగా స్వావలంబన సాధనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి".

బరోడా బాంకు రుణ సహాయం

హైదరాబాదు, ఆగస్టు 25:

ఆంధ్రపత్రిక ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం జూలైలో సాయంత్రం ప్రెస్ క్లబ్‌లో జరిగింది.

నిబ్బంది కలిగియాయలమేరకు రుణాలు మంజూరుచేసిన బరోడా బాంకు యాజమాన్యానికి సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. బాంకు ప్రాంతీయ మేనేజర్ శ్రీ ఆర్. వి. ఆర్. కె. ప్రసాద్, అకౌంట్స్ శాఖ మేనేజర్ శ్రీ జె. శ్రీనివాసరావు, రుణ విభాగం ఇన్‌ఛార్జి శ్రీ వి. వి. పార్థసారథి, ఆంధ్రపత్రిక బిజినెస్ మేనేజర్ శ్రీ రమేష్‌బాబుకు సమావేశం ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపింది.

నిబ్బంది సంఘం అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. దేశంగురాజు వందన సమర్పణ చేశారు.

ఎన్. జి. ఓ. లకు డి. ఏ.

(1 వ పేజీ తరువాయి)

కలెక్టర్ అయిన ఉద్యోగులకు పింఛను, కుటుంబ పింఛను, కంపాసిటేట్ పింఛను, గాయపడినందువల్ల, లేదా అసాధారణ పరిస్థితులో మంజూరు అయిన పింఛను పొందేవారికి క్యుములేటివ్ రేట్లుప్రకారం ఈకింద విధంగా, పింఛను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

క్యుములేటివ్ రేట్లు ప్రకారం రూ. 640 లోపు పింఛను పొందే వారికి 40శాతం పెంచుతారు రు 640 పైన పింఛను పొందేవారికి కనిసం రూ. 256 గరిష్ఠ స్థాయిలో రూ. 480 కడుపు భత్యం పెరుగుతుంది.

గ్రామాధికారులకు, గ్రామ సేవకులకు నెలకు అయిదు రూపాయల వంతున కడుపుభత్యం పెంచబడుతుంది 1982 ఏప్రిల్ నెల నేకనం నుండి ఈ కొత్త కడుపుభత్యం రేట్లు అమలులోకి వస్తాయని ఆర్థిక మంత్రి ప్రకటించారు,

ప్రభుత్వోద్యోగులకు అదనపు కడుపు భత్యం చెల్లింపులని విజ్ఞాపించినందుకు శాసనసభలో, అధికార ప్రతిపక్షసభ్యులు ఆర్థిక మంత్రిని అభినందించారు.

శ్రీ బి. నిరంజనరావు (ఇం. కాం.) ఉద్యోగుల కడుపు భత్యాన్ని పెంచినందుకు ఆర్థిక మంత్రిని అభినందిస్తూ, లెజిస్లేటర్ దినవారి భత్యం 40 రూపాయలు చాలడంలేదని, దానిని పెంచాలని కోరారు,

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (జి. జె. ఏ) మాట్లాడుతూ, లెజిస్లేటర్ల దినభత్యం పెంచనక్కరలేదని, పెంచిన కడుపు భత్యం స్థానిక సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వర్తిస్తుందా అని అడిగారు.

కార్పొరేట్ సంస్థల్లో పనిచేసేవారికి కూడా కడుపు భత్యం పెంపుదల అమలు జరగాలని జనతా పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి సూచించారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (ఇం. కాం.) మాట్లాడుతూ పంచాయతీ రాజ్ సంస్థల ఉద్యోగుల సర్వీసు రాష్ట్రీయీకరణ జరిగినందున, దాదాపుతుదే పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అదనపు కడుపు భత్యం వర్తిస్తుందని అన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలకు కూడా ఈ కడుపు భత్యం వర్తిస్తుందని ఆర్థిక మంత్రి శ్రీ ప్రభాకరరావు తెల్పారు.

కంటెంజన్సీ నిబ్బందికి కూడా అదనపు కడుపుభత్యం చెల్లించాలని శ్రీ ఎస్. రాఘవరెడ్డి (సి. పి. ఎం) సూచించారు.

కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ పెడిగిరి రాములు (రాష్ట్రీయీకరణ నిబ్బందికి అదనపు కడుపుభత్యం వాయిదా వేయవలసిందిగా ఆర్థిక మంత్రిని అభ్యర్థించారు

జీవనవ్యయ సూచికలో 8 పాయింట్లు పెరిగినప్పటికీ, కడుపుభత్యం తాయిదా చెల్లించబడుతుందని. ఇది కంటెంజన్సీ నిబ్బందికి కూడా వర్తించబడుతుందని ఆర్థిక మంత్రి శ్రీ ప్రభాకరరావు ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

సభలు - సమావేశాలు

రవీంద్ర భారతిలో సాయంకాలం 6.30 కు నన్నపరెడ్డి వెంకటరంగ సంపూర్ణ రామాయణప్రదర్శనం అదనపు ఐ. జి. శ్రీ వి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథి.

★ ★ ★

సుల్తాన్ బజార్ శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో డా. మిరియాల రామకృష్ణకృతి "సిద్ధేశ్వరీణలు: పెన్నెలలిగెలూ" అంకితోత్సవం. డాక్టర్లు సి. నారాయణ, కొత్తపల్లి వీరభద్రరావుకి సదాధ్యక్షులు శ్రీ దేశిలపల్లి రామానుజరావు ముఖ్య అతిథి శ్రీ ఇ. అయ్యపురెడ్డి.

★ ★ ★

పబ్లిక్ గార్డెన్స్ ఇందిరా ప్రియదర్శిని హాలులో సాయంకాలం 6 గంటలకు సంగీత నృత్య కళాక్షేత్ర ప్రారంభోత్సవం సాంస్కృతిక మంత్రి శ్రీ ఐ. రామకృష్ణంరాజు ముఖ్య అతిథి శ్రీమతి దుర్గా భక్తవత్సలం అధ్యక్షులు.

★ ★ ★

సికింద్రాబాదు జీరాకవాడీ గూడ్ షెడ్ సోమవారం కాంపౌండులో శ్రీ మహారాష్ట్రబాడ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు సంబరంగా అన్నదానం.

డమాస్కస్, ఆగస్టు 25

ప్రకటన

కాబోయే వధూవరులకు శుభవార్త!

నూలు ఎలుపంటి సంబంధం కావాలో తెలుపుగా మీ అడుగు ప్రాసిన 60 పైసల కవరు పంపి వివరాలు పొందండి

S. V. Matrimonial Bureau
Guntur-522 006.

ఏజెంట్లు కావలెను

మామేలురకపు కాటన్‌అండ్‌సిల్కుకార్పెట్లకు, బెడ్‌షీట్లకు, సిల్కుచీరలు, టవల్సు, లుంగీలకు కమిషన్ ఏజంట్లు కావలెను. యోగ్యులైన ఏజంట్లకు ఆకర్షణీయమైన కమిషన్. ఉచిత కాంపిల్స్. దరఖాస్తు చేయండి.

Kamal Textiles,
Bhavani - 638 301.

క్రేన్ వక్కపొడి డీలర్లకు
పాన్‌షాప్ డీలర్లకు, వినియోగదారులకు
విజ్ఞప్తి

సెలోఫేన్ పేపరు కొరత మూలముగా
మా వక్కపొడి గ్లాసిన్ పేపరులో ప్యాకింగ్
చేయబడుచున్నది, కాన మాయందు దయచుంచి
ఎప్పటివలే సహకరించ ప్రార్థన.

ఇట్లు,
క్రేన్ పెటల్ నట్ పౌడరు వర్క్స్,
గుంటూరు.

Tara.CRNPW.20682

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత
గ్రంథాలయం మరియు పరిశోధనాలయం

రవాక, (రాజ్య అభిలేఖ నిలయ భవనములు) హైదరాబాదు—500007, ఆం.ప్ర.

తాళపత్ర గ్రంథాలు మరియు వ్రాత ప్రతుల
కొనుగోలుకు ప్రకటన

తాళపత్ర గ్రంథాలు, కాగితపు వ్రాతప్రతులు, పాత ముద్రిత గ్రంథాలు మొదలైనవి తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబ్బీ, పర్షియన్ మొదలైన భాషా గ్రంథాల కొనుగోలు పథకము. హైదరాబాదు లోని తారవాక వద్ద రాజ్యాభిలేఖ నిలయ భవనములో నున్న ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో సమావేశం కొనవచ్చును. కావున పైన పేర్కొనిన తాళపత్రాది గ్రంథాలు కలవారు అమ్మదలచినా లేదా ఉచితంగా ఇవ్వదలచినా తమ వద్ద నున్న గ్రంథాల వివరాలను తెలుపుతూ ప్రాచ్య లిఖిత గ్రంథాలయ డైరెక్టర్ గారికి ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజుల లోగా సంప్రదించవలసిందిగా కోరడమైనది.

కీర్తి కెక్కుతున్న ఆధునిక రచయితల అమూల్య రచనలు, వ్రాత ప్రతులు కూడ పంపవచ్చును.

ముఖ్య గమనిక:— శాస్త్ర, సాహిత్య సంబంధమైన గ్రంథాలు మాత్రమే కొనుగోలుకు అంగీకరించబడును.

డాక్టర్ వి. వి. యల్. నరసింహారావు,
డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం— పరిశోధనాలయం,
తారనాక. హైదరాబాదు— 500 007, ఆం.ప్ర.

DIPR No. 1571/C2/Advt/82

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్
వారి కార్యాలయం
రంగారెడ్డి జిల్లా

No. C1/6796/82. తేదీ: 17-8-1982

రంగారెడ్డి జిల్లా డిపార్టుమెంటల్ గోదాములో రసాయనిక ఎరువులను నింపుటకై లోపలి పాలిథిన్ లైనింగ్‌తో 50 కేజీలు పట్టు సరిక్రొత్త గోనె సంచులను సప్లై చేయుటకై సరఫరాదార్లు/డీలర్లు/జనరాలర్లు నుండి నిర్ణీతఫారమునందు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

లోపలి పాలిథిన్ లైనింగుతో వున్న గోనె సంచులు రసాయనిక ఎరువులు నింపడానికి, మరియు దీర్ఘకాలం నిల్వచేయుటకు ఉపయోగకరంగా వుండాలి.

టెండరులో పాటుగా నమూనా చేయబడిన గోనె సంచి యొక్క నమూనాను టెండరుదారులు పంపవలెను. ఈ సప్లయిలు ఎఫ్. ఒ. ఆర్. కాచిగూడా అర్బన్ గోడౌన్ హైదరాబాదీనకు సప్లయి చేయవలసినవే సప్లయి నిబంధన వుంది. 1982-83 సం. నందు 31-3-1983 వరకు సంవత్సర మంతటికీ ఒకా కార్యాలయం అవసర మేరకు ఖాళీ గోనె సంచులు టెండరు దారుడు సరఫరా చేయవలెను.

టెండరు దారుడు ఒకా క్రింది నిబంధనకు అమలు చేయవలెను.

ధరావత్తు క్రింద రు. 250-00లు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఏదేని బ్రాంచి నుండి జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, రంగారెడ్డి జిల్లా వారి పేన్న డిమాండ్ డ్రాఫ్టు రూపంలో టెండరుతోపాటు దాఖలు పర్చవలెను.

టెండరు ఫారముల ఖరీదు మరియు ఎస్. టి. వగైరా క్రింద రు. 10-40 పైసలను (పది రూపాయలు మరియు నలుబది పైసలు మాత్రం)ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పిటీ బ్రాంచి, హైదరాబాద్ నందుగాని, లేదా ఏదేని ప్రభుత్వ ట్రెజరీలో యీ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్సుకు గాని జమచేయవలెను.

Cost—Rs. 10-00—105-Agriculture 60 Other Receipts-05—Other Miscellaneous Receipts Sale of Tender Forms.

ST—Rs. 0-40 Ps-0-40—Sales Tax 10 - State Sale Tax-01 Taxes.

టెండరు ఫారములను సమగ్ర నమూనాకు గల నిబంధనలతో పాటుగా అనక్తి గల టెండరు దారులకు వారమూలకమైన అభ్యర్థన పెట్టుకొని, దానిలోపాటు పైన చెప్పిన రు. 10-40 లకు ఒరిజినల్ చలానాను దాఖలు పర్చి పొందవచ్చును. టెండరు ఫారములను జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా వారి ఏ పని దినమునైనా ఆఫీసు పనివేళలో పొందవచ్చును.

సీలువేసిన కవర్లయందు టెండర్లను జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రంగారెడ్డి జిల్లా వారిచే జిల్లా పరిషత్ బిల్డింగ్స్, కైరతాబాద్, హైదరాబాద్—500004 వద్ద గల తమ కార్యాలయంలో తేది: 6-9-1982 ఉ. 11.30 గంటల వరకు అందుకోబడి. అదేరోజు సా. 3.00 గంటలకు టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, వారిచేగాని, లేదా వారి అధికారం యివ్వబడిన ప్రతినిధిచే గాని తెరువబడును.

అసంపూర్తిగా అందుకోబడిన టెండర్లు అంగీకరించబడవు. ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లనూ తిరస్కరించే అధికారం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు అధికారం గల్గియున్నారు.

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,
రంగారెడ్డి జిల్లా.

DIPR. No. 1583/Advt./C2/82

హుజూరాబాద్: రెవెన్యూ క్లబ్ ప్రారంభం

కరీంనగర్ ఆగస్టు 25:

కరీంనగర్ జిల్లా హుజూరాబాదు తాలూకా కేంద్రంలో ఏర్పాటయిన రెవెన్యూ క్లబ్‌కు సి. ఎ. టు కలెక్టరు శ్రీ కె. వెంకటరామారావు ప్రారంభోత్సవం చేశారు. కరీంనగర్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ డి. క్రిష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రెవెన్యూ క్లబ్‌కు ఈ దిగువ వారితో కార్యవర్గం ఏర్పాటయింది.

అధ్యక్షుడు శ్రీ ఎం. పురుషోత్తం రావు (తహశీల్దారు) ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. గంగారెడ్డి (డిప్యూటీ తహశీల్దారు) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. బషాకి (గిర్దావర్) కోశాధికారి శ్రీ ఎ. జనార్దన్ సీనియర్ (అసిస్టెంట్) ఆర్గనైజర్ శ్రీ డి. సత్యింగం (జూనియర్ అసిస్టెంట్). ఈ నెల 1వ జరిగిన అతిథి పోటీలలో గెలుపొందిన పిల్లలకు కాకతీయ కెనరా సూపరింటెండింగ్ ఇంజనీయర్ శ్రీ కోటిరెడ్డి బహుమతులను పంచారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాదు సర్పంచు శ్రీ పి. జగన్నాథ నాయుడు, సమితి అధ్యక్షుడు శ్రీ కె. కాయిరెడ్డి, కె. డి. ఓ. శ్రీ తిరుపతి రావు పాల్గొన్నారు.

ప్రకృతి బీభత్సాలను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

హైదరాబాదు, ఆగస్టు 25:

ప్రకృతి బీభత్సాలు సంభవించినప్పుడు ఏర్పడిన ఎదుర్కోవడానికి బాధితులకు వుపశమనాన కిల్పనకు వీలుగా ఒక సమగ్ర "కార్యాచరణ ప్రణాళిక" ను ప్రభుత్వం రూపొందించినట్టు రెవెన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి శాసన సభలో ప్రకటించారు.

తమకాలం 82-83 వర్షము ప్రతిపాదిస్తూ శ్రీ జనార్దనరెడ్డి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు.

"ప్రకృతి విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండటానికి సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియ పరచడానికై క్షేత్ర ప్రచారానికై అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆకాశవాణి జీపు ఇందు నిమిత్తం విస్తృతంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది. తుఫాను వచ్చినప్పుడు చేయవలసిన పనులేమిటో, చేయకూడని పనులేమిటో వివరిస్తూ కరపత్రాలను, పోస్టర్లను తెలుగులో ముద్రించి తుఫానుకు గురికాగల గ్రామాలన్నింటిలో మనే, పెద్దింటరు నెలల్లో పంపిణీ చేస్తున్నారు.

"తుఫాను హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధిపరచి పటిష్టపరుస్తం చేశారు. భారత వాతావరణ శాస్త్రశాఖ జారీ చేసిన వాతావరణ వివేదికలను, హెచ్చరికలను ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా సంబంధించిన సంస్థ లన్నిటికి ఒకేసారి ప్రసారం చేస్తున్నారు. ఈ కార్యం నిమిత్తం విశాఖపట్నం వద్ద వి. హెచ్. ఎస్. పోలీసు వైర్‌లెస్ నెట్టుతో కూడివున్న తుఫాను హెచ్చరిక కేంద్రాన్ని నెలకొల్పారు తుఫాను హెచ్చరిక కేంద్రానికి సమాచారం అందిన వెంటనే దానిని పోలీసు వైర్‌లెస్‌కు పంపిస్తారు. వారు పోలీసు స్టేషను లన్నింటికి ఆ సమాచారాన్ని అందచేయడానికి ఆదేశాలు పొంది వున్నారు.

"నివత్కాల సమయాల్లో ప్రపంచ మంతటా ప్రముఖంగా హ్యాంరేడియో, ఆకాశవాణి కీలకపాత్ర వహిస్తున్నాయి. తుఫాను తాకిడిని ఎదుర్కొడానికి సంసిద్ధతలో ఒక భాగంగా దీన్నికూడ పూర్తిగా వినియోగించుకోవాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

"తుఫాను తాకిడికి ఎక్కువగా గురయ్యే కృష్ణాజిల్లాలోని మారుమూల వున్న 10 ప్రదేశాలలో మొదటిదశ పాలి పెంకొల్పి దగిమిలా రాత్రింలోని ఇతరప్రాంతాలకు ఈ పద్ధతిని విస్తరింపజేయాలని ఆంధ్రప్రదేశ్ కొత్త హెచ్ రేడియోసంఘం ఉద్దేశిస్తున్నది.

"ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల కృషిని సమన్వయపరచే ఉద్దేశంతోనూ సహాయ, పునరావాస, పునర్నిర్మాణ కార్యక్రమాల పాల ప్రయోజనాలను గరిష్టంగా వినియోగించుకోవడానికి వరైన శాసనాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నంకల్పించింది. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వైపరీత్యాల (సహాయ, పునరావాస) బిల్లును నిన్నటి సమావేశ 17 వ శాసన సభలో ప్రవేశపెట్టారు.

హైదరాబాద్‌లో కుంభవృష్టి

"1982 జూన్ 15 వ తేదీ రాత్రి హైదరాబాదు నగరంలో ఇంతకు ముందు ఎన్నడూ లేనంత భారీ వర్షాలు పడ్డాయి వాతావరణ పరిశోధన శాఖ రికార్డు చేసిన వర్షపాతం 57 మి.మీ.లు. ఈ కుండపోతవానవల్ల నగరంలోని పల్లపుప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్నిచోట్ల పాతభవనాలు గుడిసెలు కూలిపోయాయి. కొంతమంది మృతి చెందారు కూడా. 987 గుడిసెలు పూర్తిగా కూలిపోయాయి. నగరంలోని 17 ప్రాంతాలలో నివసిస్తున్న ఆరువుంల వారు నిర్వాసితులయ్యారు. గోడలు కూలిపోవడంవల్లా, పంచ పిడిలో మునిగిపోవడంవల్లా 5 మంది చిన్నపిల్లలు. 6 మంది పిల్లలు చనిపోయారు. బాధితులకు వెంటనే సహాయం అందచేయడం జరిగింది, వానలకు గురిఅయిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికోసం తాత్కాలికంగా భోజన కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది గుడిసెలు కూలిపోయిన వారికి వారిని తిరిగి నిర్మించుకోవేందుకు గుడిసె ఒక్కింటికి రూ. 250 ఉదార సహాయాన్ని అందించారు. అంతేగాక ప్రతి బాధితకుటుంబానికి ఉచితంగా 10కిలోల బియ్యాన్ని పెద్దవారు మరియు ఒక్కొక్కరికి రు. 2,00 చొప్పున, పిల్లలు మరణిస్తే ఒక్కొక్కరికి రు. 1,000 చొప్పున ఆయా కుటుంబాల వారికి ద్రవ్య సహాయాన్ని అందజేయడం జరిగింది.

"ఈ భారీవానలవల్ల హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎక్కువగా నష్టపోయింది. ఈ సంస్థకు రూ 447 లక్షల మేరకు ఆస్తినష్టం వాటిల్లింది.

"సహాయం, పునరావాస కల్పనకు పక్షపాతం మునిసిపల్ పనుల మరమత్తులకు, పునరుద్ధరణలకు కేంద్ర సహాయం క్రింద రూ 3.87 కోట్ల మొత్తాన్ని సమకూర్చమని కేంద్రాన్ని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాన్ని తనవద్ద లభ్యమవుతున్న 1982-83లోని మార్జిను పైకం నుండి అర్హు పెట్టమని అనుమతించింది. కేంద్రప్రభుత్వం సహాయాన్ని ప్రకటించేలోగా రూ 15 లక్షలు వ్యయం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.

"ఈ సంవత్సరం ఏప్రిల్, జూన్ నెలల మధ్యకాలంలో మంచి వీటికి ఎక్కువ ఎద్దడి ఏర్పడింది. ప్రభుత్వం ఈ ఎద్దడిని పరిష్కరించడానికి వివిధ జిల్లాలకు రూ 6.15 కోట్లు గ్రామీణ వీటి సరఫరాకు రూ 5.15 కోటు పట్టణ వీటి సరఫరాకు రూ 1 కోటి విడుదల చేసింది.

"అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని ప్రమాద బాధితులకు పునరావాసం కల్పించడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

"1 కొత్తగా నిర్మించే ఇండ్లకోసం అగ్నిప్రమాద బాధితులకు అగ్ని నిరోధక ద్రావణంలో ముంచిన సామగ్రిని సరఫరా చేయడం.

"2 ప్రాధాన్యత ప్రాతిపదికపై కంట్రోలు రేటుకు అగ్ని ప్రమాద బాధితులకు గృహనిర్మాణ సామగ్రి మొదలగు వాటిని కేటాయించడం.

"3. షెడ్యూలు కులాలు షెడ్యూలు తెగలు, ఇతర బలహీన వర్గాలవారు చిక్కుకొన్న పెద్ద అగ్నిప్రమాదాల విషయంలో స్థలాలు సర్వేసుల కార్యక్రమం క్రింద ఇళ్ళు నిర్మించి ఇవ్వడం.

"పై చర్యలకు ఆదనంగా రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ పట్నాలలోని గుడిసెలను అగ్ని, దొమ్మీలు, వర్షాల వలితంగా కలిగే నష్టాలు నివారించేందుకు కలిగే నష్టాలనుండి నివారించడానికి పటిష్టమైన పథకం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం ప్రకారం ప్రతిగుడిసెకు రు. 2 వేలకు బీమాచేయాలి, వేయిరూపాయల ప్రీమియము రేటు రు. 2, 10 పై. ఈ ప్రీమియము మొత్తాన్ని నాటాలలో ప్రభుత్వం గుడిసె యజమాని భరిస్తాడు. అయితే ఈ ప్రీమియం మొత్తాన్ని మొదట ప్రభుత్వమే భరిస్తుంది. తరువాత గుడిసె యజమానులందరి అతని నాటా పైకాన్ని వసూలు చేస్తుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించ చేయాలని కూడ ప్రభుత్వం నిర్ణయించింది".

ఎస్. బి. హెచ్. ఋణాల పంపిణీ

హైదరాబాద్, ఆగస్టు 25:

రంగారెడ్డి జిల్లా దర్గా హుస్సేనిషా వలీ వద్ద కేంద్ర డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ జనార్దన పూజారి, పెట్రోలియం మంత్రి శ్రీ పి. శివశంకర్ 20 మార్చాల కార్యక్రమం కింద స్టేటు బాంకు ఆఫ్ ఇండియా ఋణాలు పంపిణీ చేశారు. డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ పి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. విద్యా మంత్రి శ్రీ కేశవరావు పాల్గొన్నారు.

గంగలేని బోరింగు

మడకశిర, ఆగస్టు 25:

మడకశిర తాలూకా తడికలపల్లి గ్రామం. అనేక గ్రామాలకు కూడలి ఆ పట్టు సక్కింద 15 గ్రామాలకు వెళ్లే వారు బస్సులకి ఇక్కడ వేచివుండాలి. ఈ గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఒక బోరింగును యేర్పాటు చేశారు ఈ బోరింగు గత ఆరునెలలుగా పనిచేయడంలేదు. ఆ పరిసర ప్రాంతాలలో త్రాగునీటికి బాకీలు లేవు. ప్రయాణికులు తొందరలో వచ్చి నీరు రావి బోరింగుమీద చూచి తాపోతున్నారు. ఈ గ్రామం తల్లుపాలి పంచాయతికి పంపించినది. అనేక సార్లు సర్పంచుకు తెలిసినా బోరింగు విషయం పట్టించుకోలేదని, కొద్దిపాటి మంచ్చాలతో బోరింగు పనిచేసుందని పంచాయతీవారు రు. 20 లు ఖర్చుపెట్టలేక పోతున్నట్లు మెకానిక్‌లు చెప్పారు. బోరింగు పని చేయనందున అచ్చటకు వచ్చు వందలాది ప్రయాణికులు యిబ్బంది పడుతున్నట్లు పౌరులు ఆందోళనను వెల్లడించారు.

కరీంనగర్ జిల్లాలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు 82.17 శాతం

కరీంనగర్ ఆగస్టు 25:

కరీంనగర్ జిల్లాలో ఈ సంవత్సరం 18 500 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా సామూహిక విద్యా సమాదార అధికారి శ్రీ శేషగిరిరావు తెలిపారు.

జిల్లాలో ఇంతవరకు ఏడు క్యాప్రోస్కోపిక్ శిబిరాలు నిర్వహించబడ్డాయి. జూలైనుమాసాల కాలంలో 4625 శస్త్రచికిత్సలు చేయవలసి ఉండగా 3800 ఆపరేషన్లు పూర్తయినట్లు లక్ష్య సాధన 82.17 శాతంగున్నట్లు అయినవెప్పారు. (కిం)

హైదరాబాద్ అడ్వర్టయిజింగ్ క్లబ్ నూతన కార్యవర్గం

హైదరాబాదు, ఆగస్టు 25:

అడ్వర్టయిజింగ్ క్లబ్ హైదరాబాదు వారిచేత్రిక సార్వత్రిక సమావేశం ఈ నెల 20న హోటల్ పార్క్‌లేన్‌లో జరిగింది. ఈ క్రింది వారుమా తన కార్యవర్గంగా ఎన్నుకోబడినారు.

ప్రెసిడెంట్ శ్రీ ఎస్. కె. బన్సాల్, వైస్-ప్రెసిడెంట్ శ్రీ ఆర్. నీలమేఘం, సెక్రటరీ శ్రీ సలీమ్‌మహదీ, జాయింట్ సెక్రటరీ శ్రీమతి శాంతా కె, జాస్ కోశాధికారి శ్రీ దేవేంద్ర ఎన్. గుప్త, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు శ్రీ జి. వెంకట్ ఎం. అన్వరి. ఆర్. వి. మూర్తి, శ్రీమతి వి. నందా.

బహిరంగ వేలము

కాకినాడ పురపాలక సంఘము

కాకినాడ

నోటిఫికేషన్

ఆర్.సి.నం.13195/81/ఎ9 21.8.82

ది. 31.1.1981 తేదీన జిల్లా గెజెట్‌లో ప్రచురించిన సాధారణ షరతులు మరియు ది. 21.8.82 తేదీన నిర్ణయించిన షరతులపై కాకినాడ, గాంధీనగరం మార్కెట్టు వద్ద గల 27 షాపు రూములలో 25 షాపు రూములు (నం. 2 మరియు 8 మినహాయించి) (యిందు నం. 7, 11, 15, 27 కొట్లు షెడ్యూలు కులములవారికి కేటాయించబడినవి.) ది. 6.9.82 సోమవారము సాయంకాలము 3 గంటలకు మునిసిపల్ ఆఫీసులో 4 సంవత్సరముల అద్దెకుయిచ్చుటకు, బహిరంగముగా వేలము చేయబడును.

వివరములు, ఆఫీసువనిచేయు వేళలలో ఏ దినమందైనను మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(సం.) కె. లక్ష్మణరావు,
కమిషనరు,
కాకినాడ పురపాలక సంఘము.

ఉదయం సినిమాలు

తెలుగు:

గోల్కొండ అబ్బాయి - సంగం, చిత్రాంజలి, కోహినూర్-70, కోకిల, వయ్యారి భామలు వగలమారి భర్తలు - దీపక్, శ్రీ రమణ, అంజలి, శ్రీదేవి, అప్సరా, కమల్, మీరా, శేషమహల్, విజయ్, రాధిక, నర్తకి, చట్టానికి కళ్లులేవు — జగత్, ఇది పెళ్ళంటారా - బాలాజి, జగన్మోహిని - శారద, చలాకి చెలెమ్మ — వెంకటేశ్ 70, రాజేశ్వర్, ఈ చరిత్ర ఏపిరాలో - సుదర్శన్-70, వ్రతిజ్ఞ - పోలీస్, ఇంట్లోరామయ్యవీధిలోకృష్ణయ్య - సాగర్, స్వయంవరం - శాంతి, ప్రతీకారం - ఐనంత్, కొప్పిలివుది - సుదర్శన్ 35, అంకార్, గోపాలకృష్ణుడు - అమర్, జస్టిస్ చౌదరి — తారకరామా, బాలాగు ప్రపంచాలు — దేవి-70, తులలేక — సంధ్య—35, కోరుకున్న మొగుడు - సత్య, శ్రీ కృష్ణవిజయం-ఎర్, మంచే గుండెలు - అజంతా, కలియుగరావణాసురుడు - శ్రీలక్ష్మీటాకీస్

హిందీ:

వర్జ్ అథర్ భానూన్ - విశ్రాంతి, అనంద్, అంబ, మీరా దిలీప్, సుధా 35, రాజాదీలీప్, తిరుమల, గోకుల్, షామ్, గుంగ్రూకి ఆవాజ్—పరమేశ్వరి 35, నాగిన్ - రామ్, ప్రేమ్‌రోగ్—దిలీప్, సుధాదీలీప్, ప్రశాంతి, ఆయాష్ - ప్రకాష్, అశాంతి — జియా, ఉమ్రావ్‌జాన్ — మూరత్, దస్‌నంబరీ — అశోక్, పద్మావతి, ఇన్‌సాఫ్ - ప్రభాత్ 70, పాయిజన్-దార్ - పర్‌హేజ్ 70, అపా, కుటిల — అలంకార్, బందిపోటు భీమన్న - శ్రీ లక్ష్మీటాకీస్, మాతృదేవత - కల్పన

హిందీ:

పియత్ - మహేశ్వరి 7, పనిబంది — మినీపాలెస్, భగుల భగత్ — మీరా దీలీప్, ప్రేమశాస్త్ర - అశోక్, యే వాదాంహా - సత్య-35, అర్మాన్ — మంజా, దోబదన్ — ప్రభాత్ 70, దిల్ దేకే దేఖో - జస్వంత్, ఇంటర్‌వ్యూ - ఆనంద్, రేశమ్‌కి డోరి — దిలీప్, ఖేల్ ఖేల్ మే — ప్రకాశ్, గుంగ్రూకి ఆవాజ్ — సంగీత్, బుంగ్రూకి నమ్ — నవరంగ్, అంగూర్ - పర్‌హేజ్, ఖాకీ — పరమేశ్వరి, ఎక్ బార్ పర్ — షహీన్, బాజార్ - సంతోష్ 70, బ్యాంకాక్ దివాని—శామ్, రాజాదీలీప్

ఇంగ్లీషు:

బాటిల్ పర్ బెర్లిన్ - లిబర్టీ, స్ట్రయిక్ ఎగైన్ - మజెస్టిక్, "ఎఫ్ ఐ ఎస్.టి" - టివోలి, స్టడిరన్స్ ఫర్ ఏవర్ - డ్రీంలాండ్, ది ఆఫీర్ — శ్రీనివాస 35, పయిన్ పర్‌హేల్ — షహీన్, చెస్‌మేస్ బాస్ - అమరావతి 70, కంగ్ ఫు ఆన్ 7 స్టెప్స్ - నన్న 35, స్పిన్‌క్స్ - సంతోష్-70, బాల్ నవ్ డార్లింగ్ - స్టెర్లింగ్ 35, మాడర్న్ టెమ్ — సంగీత్, షాగిర్స్‌నిర్ — కిశోర్, వరీ ఎవర్ మెన్ — యాశోదర, మాడర్ మేన్ 2 — సత్యం70, హాట్ సమ్మర్ షాడోస్ — ప్లాజా

మలయాళం:

ఇని అవల్ ఉరంగట్టే-లైట్‌హౌస్

ఉదయం సినిమాలు

తెలుగు:

గోల్కొండ అబ్బాయి — అమరావతి, కొత్త పేట రౌడీ — మహేష్, డాక్టర్ సివియార్జర్ — ఐనంత్, పి.ఐ.డి. రాజు - సుదర్శన్ 70, ప్రేమ సింహాసనం — అంబ 70, దేశద్రోహులు — విశ్రాంతి, దొంగ దొర - పద్మావతి, విజయ విలాసిస్తా - శాంతి, మౌనగీతం - తిరుమల, గాయత్రి - మీరా, జేమ్స్‌బాండ్ 777 — గోకుల్, పిల్లా సాయిబాబా - సంధ్య 70, అశాంతుడు — సత్యం 70, జగన్మోహిని — రాజేశ్వర్, గండికోట రహస్యం — వెంకటేశ్ 70, ప్రేమబంధం - వెంకటరమణ, ప్రమీలార్జునీయం - శ్రీలక్ష్మీటాకీస్, కోడలొస్తమొగుడు - సుధా దీలీప్, గృహప్రవేశం — శ్రీదేవి, ఈ చరిత్ర ఏపిరాలో - పారదైజ్, కువజ్యోతి - సంధ్య 35, వాపిరే ఆపీ - అంజలి, ప్రతీకారం - మనోహర్, బాదగాడు — సుదర్శన్ 35, ప్రేమనక్షత్రం - దేవి 70, మంజు అప్పుచేసి పప్పుకూడు—శ్రీనివాస 35, కుటిల — అలంకార్, బందిపోటు భీమన్న - శ్రీ లక్ష్మీటాకీస్, మాతృదేవత - కల్పన

హిందీ:

పియత్ - మహేశ్వరి 7, పనిబంది — మినీపాలెస్, భగుల భగత్ — మీరా దీలీప్, ప్రేమశాస్త్ర - అశోక్, యే వాదాంహా - సత్య-35, అర్మాన్ — మంజా, దోబదన్ — ప్రభాత్ 70, దిల్ దేకే దేఖో - జస్వంత్, ఇంటర్‌వ్యూ - ఆనంద్, రేశమ్‌కి డోరి — దిలీప్, ఖేల్ ఖేల్ మే — ప్రకాశ్, గుంగ్రూకి ఆవాజ్ — సంగీత్, బుంగ్రూకి నమ్ — నవరంగ్, అంగూర్ - పర్‌హేజ్, ఖాకీ — పరమేశ్వరి, ఎక్ బార్ పర్ — షహీన్, బాజార్ - సంతోష్ 70, బ్యాంకాక్ దివాని—శామ్, రాజాదీలీప్

ఇంగ్లీషు:

పోర్స్ 10 పర్ సెకండ్ - లిబర్టీ, ఫాక్సెస్ - సంగీత్ (1-45), రోలర్ మేనియా — కిశోర్

పాల పదార్థముల కర్మాగారము ప్రొద్దుటూరు.

టెండరు నోటీసు-సవరణ

13 ఆగస్టు 1982 నందు ప్రచురించబడిన ఈ సంస్థకు సంబంధించిన నోటీసులోని జరుగు నెం. (13) నందు తెలిపిన పులివెందుల— పులివెందుల (వయా లక్కిరెడ్డిపల్లి, వేంపల్లి) మార్గమును "లక్కిరెడ్డిపల్లి— పులివెందుల (వయా వేంపల్లి)"గా మార్చబడినది.

జనరల్ మేనేజర్,
ప్రొద్దుటూరు పాల పదార్థముల కర్మాగారము, ప్రొద్దుటూరు.

పురపాలకసంఘ కార్యాలయము

కాకినాడ

నోటిఫికేషన్

ఆర్.సి.నం.13195/81/ఎ9 21.8.82

ది. 31.1.1981 తేదీన జిల్లా గెజెట్‌లో ప్రచురించిన సాధారణ షరతులు మరియు ది. 21.8.82 తేదీన నిర్ణయించిన షరతులపై కాకినాడ, గాంధీనగరం మార్కెట్టు వద్ద గల 27 షాపు రూములలో 25 షాపు రూములు (నం. 2 మరియు 8 మినహాయించి) (యిందు నం. 7, 11, 15, 27 కొట్లు షెడ్యూలు కులములవారికి కేటాయించబడినవి.) ది. 6.9.82 సోమవారము సాయంకాలము 3 గంటలకు మునిసిపల్ ఆఫీసులో 4 సంవత్సరముల అద్దెకుయిచ్చుటకు, బహిరంగముగా వేలము చేయబడును.

వివరములు, ఆఫీసువనిచేయు వేళలలో ఏ దినమందైనను మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(సం.) కె. లక్ష్మణరావు,
కమిషనరు,
కాకినాడ పురపాలక సంఘము.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ యజమాన్య సంస్థ)
జింక్ స్మెల్టర్ పోస్టు
విశాఖపట్నం-530 015

No.81(14)Ms/VZS/82dt19.8.82

టెండరు నోటీసు

ఈ దిగువ తెలియపరచిన మెటీరియల్ హాండ్లింగ్ పనులకు విశాఖపట్నం, హిందుస్థాన్ జింక్‌లిమిటెడ్‌కు వార్షిక పద్ధతిపై నిర్వహించుట కొరకు తమ పేరు నమోదు ట్రక్కులు, ట్రాక్టర్ (పెయిలర్లు కలిగి ఉన్నటువంటి అనుభవం గలిగిన మరియు మెటీరియల్ హాండ్లింగ్‌లో టక్కని నిర్వహణ సామర్థ్యముగల సంస్థల నుండి నిర్ణీత ఫారములలోనీలువబడిన టెండరులను కోరబడుతున్నవి. టెండరు కవరుపైన టెండరు నెంబరు, టెండర్లుతెరచు తేదీ మొదలగు వివరాలు వ్రాయవలెను.

"జింక్ స్మెల్టర్ రైల్వే సైడింగ్ వద్ద ఉంచిన రైల్వే వాగన్ల నుండి వైజాగ్ జింక్ స్మెల్టర్ ఆవరణలో వివిధ స్టాక్ పాయింట్ల వద్దకు హార్డ్ కోక్, బ్రీజ్‌కోక్, స్లాక్‌కోల్, లెడ్ కాంపెన్‌స్ట్రేడ్, జింక్ కాంపెన్‌స్ట్రేడ్ మొదలైన బల్క్-మెటీరియల్స్ హాండ్లింగ్ లోడింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ అన్‌లోడింగ్ పనులు.

టెండరు డాకుమెంట్లను పెట్టు 1 కు రు. 100 వంతున నగదు చెల్లించగానిలేదా హిందూస్థాన్ జింక్‌లిమిటెడ్, విశాఖపట్నం పేర్న డిమాండు డ్రాఫ్టు ద్వారా గాని చెల్లించి 30-8-82నుండి 10-9-82 వరకు అన్ని పని దినములలోనూ ఉ 10 గంటల నుండి సా. 3—00 గంటలలోపు మా అకౌంట్స్ డిపార్టుమెంట్ నుండి కొనుగోలు చేయవచ్చును. టెండర్లతోపాటు టెండరు డాకుమెంట్లలోతెలియపరచిన విధముగా ధరావత్తు మొత

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకులు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. భాద్రపద శు. అష్టమి · గురువారం

1982 వ సం. ఆగస్టు 26, గురువారం శు. అష్టమి తె. 4.23, అనూరాధ : 24.00, వర్జ్యం: ప. 8.04 మొదలు 9.50 వరకు.

1982 సం. ఆగస్టు 27. శుక్రవారం శు. నవమి : 24.00. అనూరాధ : ఉ. 6.13, వర్జ్యం : ప. 12.31 మొదలు 2.19 వరకు.

ఒడుదేయవి యొనరించిన నరవర యజ్ఞియము తన మనంబునకగు దా
పొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. భాద్రపద శు. అష్టమి గురువారం

అశ్రద్ధవల్ల కలిగిన నష్టం

రవీన్ కాలువ రెగులేటర్ విరిగి కొట్టుకుపోవటం చిన్న విషయమేమీ కాదు. విజయవాడ నగరాన్ని ప్రసిద్ధం చెయ్యటానికి తోడుపడిన మూడు కాలువలలో ఇదొకటి. అంతేకాకుండా దీని ఏటితో 7 లక్షల ఎకరాలు సాగుబడి అవుతున్నాయి. కొత్త రెగులేటర్‌ని కట్టటానికి రు. 60 లక్షలు అవుతుందని తెలుస్తోంది. దీని నిర్మాణం పయి సంవత్సరానికి కాని పూర్తికాదు. ఇంతలో దాళువా వంటకి నష్టం వస్తుంది. అసలు ఇంతకి ముందే ఈ కాలువ మరమ్మత్తుల వలన లక్ష ఎకరాలకి నీరు దొరకలేదు. ఇవన్నీ చిన్న అంకెలు కావు. నిపుణుల అంచనాల ప్రకారం మొత్తం నష్టం రు. 25 కోట్లకి తేలవచ్చు. సకాలంలో హెచ్చరికలని పాటించి తగిన తర్యలు తీసుకుని ఉంటే ఇంత నష్టం కలిగి ఉండేది కాదు. ఇలాగ అశ్రద్ధ జరగటం చాలా విషాదకరమయిన విషయం. ఇటీవల కొంత కాలంగా పెద్ద ప్రాజెక్టులని కడుతున్నారు. కొన్ని దశాబ్దాల ముందు నిర్మించినవి ఏటితో పోలిస్తే చిన్నవే కాని వాటి ప్రయోజనాలు ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తుంది. అయకట్టు వైశాల్యం చేసిన కర్చుకి తగినంతగా ఉంటోందా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. ఇది ఇలాగ ఉండగా పాత ప్రాజెక్టుల వయస్సులు ముదురుతున్నాయి. వంతెనలూ, అనకట్టలూ శాశ్వతంగా నిలిచేవి కావని ఇంజనీరులు అంటూనే ఉంటారు. ఒక పెద్ద ప్రాజెక్టు వయస్సు ముదురుతున్న కొద్దీ వాటి బదులు కాని వాటితో నిలిచేవి కాని ప్రాజెక్టులని నిర్మించుకొనటం అవసరం. పాత వాటికి కావలిసిన రిపేరులు చేయించటంకూడా అవసరమే. ఈ విషయంలో అశ్రద్ధ ఏ మాత్రం తగదు.

తండ్రీ, కొడుకుల ప్రభుత్వం

జమ్మూ, కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా కొడుకు డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా రాష్ట్ర మంత్రి మండలిలో చేరారు. ఇది కొంత కాలంగా ఎందరో ఎదురు చూస్తూ వచ్చిన పరిణామమే. షేక్ అబ్దుల్లా కుమారుడు మంత్రి కాబోతున్నారన్న వార్తలతో బాటు అయన అల్లుడు శ్రీ జి. ఎమ్. షా మంత్రివర్గం నుంచి రాజీనామా చేస్తున్నారన్న వార్తలు కూడా వెలువడేవి. చివరికి అల్లుడు పదవిని వదులుకుని వెళ్లిపోయారు. ఈ మార్పులన్నిటినీ గమనిస్తూ వచ్చిన వారికి ఢిల్లీలో వస్తున్న పరిణామాలు కొన్ని గుర్తురాక తప్పవు. శ్రీమతి గాంధీ కుమారుడు సంజయగాంధీ హఠాత్తుగా చనిపోవటం వలన ఏర్పడిన ఖాళీని శ్రీమతి మేనకాగాంధీ కాకుండా శ్రీ రాజీవ్ గాంధీయే నింపుతారని తేటతెల్లమవుతూ వచ్చింది. శ్రీమతి మేనకా గాంధీకి ఈ పరిణామం నచ్చినట్లు తోచదు. ఆమె శ్రీమతి ఇందిరా గాంధీతోనే తలపడి వేరుపడిపోయారు. షేక్ అబ్దుల్లాని కీ. శే జవహర్‌లాల్ నెహ్రూ చాలా సంవత్సరాలే జైళ్లలో ఉంచారు. చివరికి ఆయనని ముఖ్యమంత్రిగా స్వీకరించక తప్పలేదు. కాశ్మీరు తక్కిన రాష్ట్రాల వంటిది కాదు. ఇది ఒక దేశంలో దేశంగా చెలామణీ అవుతోంది. ఇక్కడ మహమ్మదీయ మతానికి చెందిన వారి శాతం అధికంగా ఉండటంచేత ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని భావించాలి. భారతదేశంలో రాష్ట్రాలలో రాష్ట్రాలు ఉన్నాయంటే కూడా అతిశయోక్తి కాదు. ఆంధ్రప్రదేశ్‌లో, పంజాబులో, మహారాష్ట్రలో, కొన్ని ఈశాన్య రాష్ట్రాలలో వింత పరిస్థితులు నెలకొన్నాయి. ఇవి చాలా వరకు కొందరు రాజకీయవాదులు సృష్టించినవే అనవచ్చు. శ్రీమతి గాంధీ కూడా చెయ్యలేని పని షేక్ అబ్దుల్లా చేసివేశారు. తండ్రీ, కొడుకులు ఇద్దరూ మంత్రి మండలిలో ఉన్నారు. వీరు ఇద్దరూ కలిసి కాశ్మీరులో ఎన్ని మార్పులు తీసుకు వస్తారో కాలమే చెప్పగలదు.

బ్యాంకు దోపిడీకి విఫల ప్రయత్నం

పాలకొల్లు, ఆగస్టు 25: పాలకొల్లు తణ్గర పూలపల్లి స్టేట్ బ్యాంక్‌లో 20 వ తేదీ రాత్రి కొందరువ్యక్తులచే దోపిడీ ప్రయత్నము జరిగింది. మెయిన్ రోడ్డుకు ఎదురుగా ఉన్న మూడవ కిటికీ తలుపులు తెరిచి, ఆగంతకులు లోపలి వారు. బ్యాంకు మేనేజరు గదికి బ్యాంకు హాలుకు మధ్యనున్న అద్దాన్ని పగలగొట్టి లోపలి ప్రవేశించారు. అన్నిబ్యాంకుల డాయర్లు పగలకొట్టారు. ఒక కౌంటరు డాయరు పగల కొట్టి మరి రెండు స్టీల్ బీరువాలు తెరుచుటకు ప్రయత్నించి విఫలు లైనారు. సొమ్ము ఏ మాత్రమూ పోలేదు. బ్యాంకువస్తువులన్నిటిని చిందరవందర చేశారు. బ్యాంకు పాలకొల్లు భీమవరం మెయిన్ రోడ్‌లో పాలకొల్లను చేరి ఉంది. (సం)

వ్యాయామంచేసి గుండెను కాపాడుకోవచ్చు!

యూరపులో కొలంబస్ కాలంనుండే పొగ త్రాగుడు ఉంది. ఎక్కువ లావు, బరువులు కూడా 350 ఏళ్ల క్రితంనుండే సర్వసాధారణమేనని చెప్పవచ్చు. అయినా వాటివల్ల గుండె జబ్బులు పెద్ద ఎత్తున వ్యాప్తి చెందినట్లు మనం వినలేదు. 20 వ శతాబ్దంలో పెరిగిన జీవిత వేగం ఇందుకు కొంతవరకు కారణమా అన్నది పరిశీలించదగివుంది. 20 వ శతాబ్దం జీవిత వేగాన్ని, లయను, గమనాన్ని మార్చడం తద్వారా వత్తిడి పెరిగినమాట వాస్తవం. అంతకంతకు మరింత ఎక్కువమంది మానసిక శ్రమలో నిమగ్నమవుతున్నారు. శాస్త్ర, సాంకేతిక ప్రగతి మూలంగా శరీర కష్టం దాదాపు మృగ్యమవుతున్నది. ఇది మనలికంగా ప్రగతిశీల పరిణామమే అయినప్పటికీ, యీ పరిణామం మానసిక వత్తిడిని పెంచింది. మనిషి కండర వ్యవస్థ క్రియాశీలతలను తగ్గించడం ద్వారా హైపోడైనమియా అనే రుగ్మత కారణమవుతుంది. అసలు గుండె కూడా ఒక కండరమే. దానికి కూడా క్రమబద్ధమయిన వ్యాయామం కావాలి.

ఇది జీవిత వాస్తవం అయినా మనం చేయగలిగిన పనులున్నాయి. ప్రతి ప్రతిరోజు కనీసం ఉదయంపూట అయినా శారీరక వ్యాయామం చేయడం ద్వారా హైపోడైనమియా నుండి కాపాడుకునే అవకాశముంది. తిండిని ఆదుపులో పెట్టుకోవడం ద్వారా అదనపు బరువును తగ్గించుకునే ప్రయత్నం చేయవచ్చు. హేతు యుక్తమయిన పని విశ్రాంతి ప్రాతిపదికపై మానసిక వత్తిడిని తగ్గించుకోవచ్చు. అయితే జీవితంలో యెదురయ్యే చింతలను వంకులను అదుపు చేయడం అంత సులభమేమీ కాదు. అయితే బహిర్ప్రపంచంలోను, ఇతర వ్యక్తులలోను మన సంబంధాల స్వభావంపై ఇది చాలవరకు ఆధారపడి ఉంటుంది.

అఖిల యూనియన్ గుండె జబ్బుల పరిశోధనా కేంద్రం అధ్యయన వేత్తలు ఇన్‌కెమియా సోకడానికి వీలున్న ఆరోగ్యవంతులయిన వ్యక్తులపై ఒక సర్వే జరిపారు. అమ్మజని కొరతతో తరచూ బాధపడే గుండెగల వారికి సోకే రుగ్మతయే ఇన్‌కెమియా, రక్తపోటుస్థాయి రక్తంలో కొలెస్టరాల్‌ల ఉనికిని బట్టి యీ వ్యాధి సోకే అవకాశాలను అంచనా గట్టవచ్చు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 30 శాతం రోగ నిరోధక చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని గుర్తించారు. 17.5 శాతం మంది మాత్రమే పొగ త్రాగుడు మానివేయడానికి అంగీకరించారు. 14.9 శాతం మాత్రమే తమ తిండి పద్ధతులను మార్చడానికి ఒప్పుకున్నారు. 19.4 శాతం మాత్రమే శారీరక వ్యాయామానికి అంగీకరించారు. మూడుశాతంమంది మాత్రమే నిరోధక చికిత్సకు అంగీకరించారు. ఇట్టి నిరోధక చికిత్సకు అంగీకరించిన వారిలో 80 శాతం మంది రక్తపు పోటును సాధారణ స్థాయిని దాదాపు అందరిలోను నిలకడగా తగ్గించడమయింది.

పని, విశ్రాంతి, ఆహారం, చికిత్సలను ఉచితమయిన మోతాదులో మేళవించి బహుముఖ నిరోధక విధానాన్నొకదాన్ని రూపొందించడం జరిగింది. దీనిపై అనేక పెద్ద పారిశ్రామిక నగరాల్లో ప్రయోగాలు జరిగాయి. దీనిలో మానసిక వత్తిడివల్ల నష్టమయ్యే పని రోజుల్లో 59.1 శాతం తగ్గుదల కన్పించింది. ఈ చికిత్సవల్ల ప్రయోజనం కన్పించని వారిలో యెక్కువ మంది యీ వ్యాధిని ఉపేక్షించి ముదర బెట్టుకున్నవారేవున్నారు. రోగ నిరోధక పరీక్షలకు అంగీకరించని వారికే యీ చికిత్స అంతగా తోడ్పడలేక పోయింది.

జబ్బులు మన తోలికిరావులే అనే భరోసాతో చాల మంది రోగ నిరోధక చికిత్సలను దాటవేస్తారు. దీన్ని అడ్డుకోవాలంటే, ప్రతివారికి చిన్నతనం నుండి ఆరోగ్య పరిరక్షణ గరపడం ఎంతయినా అవసరం. గుండె జబ్బుల ప్రారంభ చిహ్నాలు చిన్న తనంలోనే కన్పిస్తాయని నా అధ్యయనాలు తెలుపుతున్నాయి. అందుకే శరీర వ్యాయామం యెడ ఆసక్తిని, ఉద్రిక్తతలను కలిగించే పరిస్థితులలో తనను తాను సంబాళించుకో గల సంయమనాన్ని బాల్యంనుండే అలవర్చాలి. ఆధునిక, సామాజిక, ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా యువజనులు తమ్ముతాము సర్దుబాటు చేసుకుందుకు అవసరమయిన సూచనలను రూపొందించడంలో మా సంస్థ శిశు యువ ఆరోగ్య వైద్య సంస్థ వారి సహకారాన్ని తీసుకుంటోంది.

పాత పద్ధతులకు, అలవాట్లకు పూర్తిగా లోనైవున్న వయోజనుల విషయాని కొద్దాం. వీరి విషయంలో వైద్య విజ్ఞాన సూత్రాల ప్రచారంతోబాటు, ఆరోగ్య విభాతక అంశాలను వీలయినంతవరకు తొలగించేందుకు కృషి చేయాలి. ఈ పని కేవలం వ్యక్తిగత ప్రాతిపదికపై సాధ్యమయేది కాదు. ఆయా దేశాల ప్రభుత్వాలు ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణకు అనువయిన పరిస్థితులను కల్పించే సామాజిక ఆర్థిక విధానాలను చేబట్టినపుడే ఆరోగ్య విభాతక అంశాలను తగువిధంగా నిర్మూలించడం సాధ్యమవుతుంది. సామాజిక అన్యాయాల వల్ల కలిగే మానసిక వత్తిడులను తొలగించడం, శ్రమ జీవన పరిస్థితులను సాధారణీకరించడం ఇట్టి పరిస్థితుల రూపకల్పనకు ప్రాతిపదికలవుతాయి. (ఉదారణకు ఒక సంవత్సరంపాటు నిరుద్యోగంవల్ల కలిగే మానసిక వత్తిడి 5 సంవత్సరాల జీవిత కాలాన్ని తగ్గిస్తుందని నిపుణుల అంచనా) సోవియెట్ యూనియన్‌లో యీ మనలిక సామాజిక సమస్యలు ఎప్పుడో పరిష్కరించబడ్డాయి. మెరుగయిన శ్రమజీవన పరిస్థితులను కల్పించేందుకు ప్రణాళికా బద్ధమయిన నిరంతర కృషి జరుగుతోంది. ఇట్టి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పరికల్పనతోబాటు, గుండె చికిత్సకు సంబంధించిన సమస్య ఆధునిక పద్ధతులను అందరికీ అందుబాటులోకి తేవాలి.

గుండె జబ్బుల నిరోధక చికిత్సా విధానాన్ని ఒక పిరమిడ్ నిర్మాణంతో పోలిస్తే మా అఖిల యూనియన్ గుండె చికిత్సా సంస్థను దాని శిఖరాగ్రంతో పోల్చవచ్చు. ఈ కృషిలో మా సంస్థ దేశ వ్యాప్తంగా శాస్త్రవిధానపరమయిన మార్గ దర్శకత్వం వహిస్తుంది. మా తరువాయి స్థానం వ్యాధి నిదాన చికిత్సా సంస్థలది. వీటిలో శక్తివంతమయిన నిరోధక పద్ధతులతోబాటు చికిత్సా ప్రక్రియల్ని కూడా చేబట్టబడతాయి. సంక్లిష్టమయిన యే కేసు నయినా నైపుణ్యని పిఫారసుపై యీ సంస్థలు చేబడతాయి. అటు తరువాతి స్థానం సాధారణ వైద్యశాలలో గల గుండె చికిత్సా విభాగాలు, విశిష్ట ప్రథమ చికిత్సా దళాలు, శానిటోరియంలు వగైరాలు ఆక్రమిస్తాయి. ప్రస్తుతం సోవియెట్ యూనియన్‌లో 23 రాష్ట్ర స్థాయి గుండె చికిత్సా కేంద్రాలు, 2,000 గుండె చికిత్సా విభాగాలు, 800 విశిష్ట వైద్యాలయ శాఖలు వున్నాయి. వీటిలోని మొత్తం పడకల సంఖ్య 50,000 ఉంటుంది. రానున్న పదేళ్లలో మరో 73 గుండె చికిత్సాలయాలు, 600 వైద్యాలయ శాఖలు, 3,500 పోలిక్లినిక్ రూములు ఏర్పాటు చేయబడతాయి.

స్వయం చలిత స్క్రేనింగ్ విధానానుసారం సరికొత్త శాస్త్రీయ స్థాయిలో ప్రజలందరికి గుండెకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు జరపబడతాయి. దీనివల్ల గుండె జబ్బు వచ్చే ప్రమాదమున్న వారెవరో తేలిపోతుంది. దాంతో వారిని ప్రత్యేక వైద్యాలయ చికిత్సకు పంపేందుకు వీలవుతుంది.

— యెవగెనో ఛెజేవ్

ఉద్యోగపర్వము - కొన్ని అనుభవాలు

3

(నిన్నటి సంచిక తరువాయి)

జిల్లా బోర్డుకు స్థానికులు ఎందున కలెక్టరు ప్రెసిడెంటుగా వుండేవారు. అయిన నన్ను జిల్లా బోర్డు వైస్ ప్రెసిడెంటుగా యమించారు. అంతవరకూ కులబలం, ధన బలం, అధికారబలంతో పదవుల దేళ్లుండేవి. పల్లెటూరి వ్యక్తి అధ్యక్షుడు చెయ్యగా విషయం మంత్రులస్థాయికి వెళ్ళినా గవర్నరు పాలన రాగానే అంతా పోయినా నియోగపరుకం స్థిరపడింది. ఈ లోగా మాజీ అధ్యక్షులకు అధికారపత్రాలు మారిన పిమ్మట వచ్చిన అధ్యక్షులకు లక్షణము అనుకూలంగా వచ్చిన వాయా సలోలివ్వ ందున ప్రజల్లోని వారి కనుకూలమైన వ్యక్తిని నియమించుకున్నారు. గాటిగా ప్రవర్తిస్తే యిబ్బందులే ఒడుదుడుకులు తప్పవు.

ఇంజనీరు పదవి పద్ధతులు కనుక వాకాశేంద్రుని వంటి హితమువుద్యోగార్థులేదు కాని శ్రీ పకాశ కోరికపై కేంద్రమంత్రి నన్ను విద్యాశాఖలో స్పెషలు ఆఫీసరగా నియమించి ఆయన అధ్యక్షులుగా వున్న స్థాయీ సంఘంలో పని చెయ్య మన్నారు. కమిటీ రద్దయిన దాకా పదవిలో వున్నారు. తర్వాత అధికార భాషాసంఘంలో ఐదు మంచు వేలికి వచ్చిన పదవి సుప్రీం కోర్టు జడ్జి తాలూకు కుమారుడు తన్నుకు పోయాడు. సిమ్లాలో వున్నఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడు స్టడీస్‌లో సీనియర్ రీసెర్చి ఫెలోగా వెళ్ళడానికి నిర్ణయమైంది. రాష్ట్రవిభజనవున్న రాధాకృష్ణగారు బలపరిచారు. కాని డైరక్టరగు నిహార్ రంజన్‌రే తన తాలూకు మనిషిని ఎంపిక చేశారు. నీరు కంటె రక్తం చిక్కన కదా. తమ సామాజికవర్గపు వుద్యోగం అయిచేవ్యక్తి అభిమానసంపన్నుడు నిరాధారకృష్ణగారన్న మాట వేదవాక్యం.

1977 లో ఏబీరోనందు సాయంకాలం పని చేసే న్యాయకళాశాల ఏర్పాటయింది. చన్నీళ్ల కు వేడినీళ్లుగా వుంటుందని లెక్చరరు వుద్యోగానికి దరఖాస్తు చేశాను. అప్పటికి నాకు 64 ఏళ్లు. కాలేజి పాలకవర్గానికి నన్ను ఎంపికచెయ్యటం యిష్టంలేదు, కాని పెలక్షనా నిమిత్తం వచ్చిన న్యాయశాస్త్రవార్యులు గట్టి పట్టు పట్టడంతో నన్నుఎంపిక చెయ్యక తప్పలేదు. నన్ను త్వరలో వదుల్చు కుందామంటే ఆ ప్రొఫెసరు పాలకవర్గ సభ్యులయ్యారు. ఇక్కడ నాలుగేళ్లు గడిచింది. ఆయన సభ్యత్వం అంతం కాగానే నావుద్యోగం వూడి పోయింది. వుద్యోగాల వేట, వచ్చిన వుద్యోగాన్ని నిలబెట్టుకోవటం ఒక కళ. అది అందరికీ అబ్బదు. స్వతంత్ర ప్రవృత్తి వున్నవాళ్లు వుద్యోగాల్లో యిమడలేరు.

అనుభవం మీద తెలిసిందేమంటే అంతా ఈశ్వరేచ్ఛ ప్రకారం జరుగుతుంది. ప్రయత్నం తప్పదు. రాగద్వేషాలకు, ఈర్ష్య అసూయలకు అవాంకరమనుకారాలకు చోటివ్వరాదు. తృప్తిలోనే సుఖం వుంది. మనకంటే అన్ని విధాల అర్హులైనవారు ఎట్టి గుర్తింపులేక అవామకులుగా బాధ పడటం చూస్తున్నాము. కొందరికి వృత్తి ఒకటే అయితే ప్రవృత్తి వారోటిగా వుంటుంది. ఇష్టమైన పని నదా చెయ్యటంలో సుఖ సంతోషాలున్నాయి. కాని మనం గడ సాగించటానికి ఏదో వృత్తి చేపట్టాలి. ఏమని చెయ్యనవరాదు. చెయ్యటం యిష్టం లేదనవచ్చును. ఇష్టం లేని పనులుచేస్తూ వుంటే కాని జీవితం సాగదు. గుర్రాన్ని బండికి కట్టగానే కొరడాదెబ్బలు తినకుండా పరిగెత్తటం మంచిది. స్వలాభాపేక్ష లేకుండా పరాయివాళ్ల కోసం చేసే పని తప్పన్న.

ఉద్యోగికాంక్ష తీరేదికాదు. ఎండమావి వంటిది. వుద్యోగాలు లక్షలకు పరిమితమైతే జనాభా కోట్ల మీద వుంది. స్వయం పుపాదిత్రిశ్చ్ఛమ, గౌరవప్రదము. తత్రాపిదీక్షా దక్షతలు తక్కి యుక్తులు పెంపొందుతాయి. స్వానుభవం నల్లి మాత్రమే సత్యం బోధ పడుతుంది. ప్రవృత్తిని నిలకడగా నిర్వహించకపోయినా పదేళ్లనుంచి స్వాతంత్ర్య సమరయోధుడుగా పేరు రావటం దైవ నిర్ణయమనిపిస్తోంది. గాంధిజీ చెప్పినట్లు ఈశ్వరేచ్ఛ లేనిదే గడ్డి పోచకూడా కదలదు.

(అయిపోయింది)

— వంద్రంగి రాజేశ్వరరావు

యుద్ధకాండ

యామినీజోల పద్మనాభస్వామి

18 వ సర్గ

అథరామః ప్రసన్నాత్మా
శ్రుత్వావాయు మతస్య చ
ప్రత్యభాషత దుర్ధర్షః
శ్రుతవానాత్మ నిస్థితమ్ 1

రాముడు హనుమంతుని మాటలు విన్నాడు. సుగ్రీవుడుల మాటలవల్ల చీకాకుపడుతూ ఎమి చెయ్యడానికి తోచకుండా కలవరపాటు పొందినమనస్సు కొస్త దారికివచ్చింది. ఏమి తెలియని వాడు కాడుకదా చిన్నప్పుడు వసిష్ఠాదులవల్ల నీతినియమాలూ జీవితరహస్యాలూ విని ఉన్నవాడాయె .... ఆ విని కిడికి హనుమంతుని ఉపన్యాసం బ్రోద్బలకంగా ఉంది. తనమనసులో తోచినది

—: కార్యజ్ఞత :—

మహాపిచ వివక్షాస్తి
కాచిత్ప్రతి విభీషణం
శ్రోతుమిచ్ఛామి తత్సర్వం
భవద్భిశ్చో యసిద్ధితైః 2

మంచిది మారుతి విభీషణుణ్ణిగురించి మీ మీ అభిప్రాయాలుచెప్పారు. నాకు కూడా చెప్పాలనిఉంది. అది మీరంతా వినాలని నాకోరిక. నాకు మేలుచెయ్యాలని మీ కోరికకదా!

(మీరుచెప్పినది కాదనను. కాని నాకు తోచినదికూడా చెప్పాలికదా అది విని బాగా ఆలోచించండి. కర్తవ్యం నిర్ణయించండి.)

మిత్రభావేన సంప్రాప్తం
సత్యజేయం కదాచన
దోషోయద్యపి తస్యస్యాత్
సతామేత దగర్హితమ్ 3

ఏలాటి దోషంఉన్నా మిత్రభావముతో వచ్చినవ్యక్తినిఎప్పుడూ విడువకూడదు. తెలిసిన పెద్దలు చేరదియ్యడం ఒప్పుకుంటారు.

(వాస్తవంగా మిత్రభావం లేక ఉన్నట్లు అభినయిస్తూవచ్చినా 'శరణు' అని వచ్చినవానిని చేరదియ్యవలసిందే. ఇది కేవలం నా మతమేకాదు సజ్జన సమ్మతంకూడా.)

సుగ్రీవస్త్వితి తద్వాక్య
మాభాష్య చ విమృశ్యచ
తతశ్శుభ తరంవాక్య
మువాచ హరిపుంగవః 4

రామునిమాట సుగ్రీవుడు ముందుగా అన్నాడు. మంచిచెడ్డలు విమర్శించి రామునిఅభిప్రాయాన్ని అనుసరించక పోయినా అనడానికీ వినడానికీ మంచిదే అమాట (నీతిశాస్త్ర సమ్మతమైనమాట.)

[నశేషం]

తేటలు

గవర్నరు కాదా ?

ఆర్యా పంజాబ్ గవర్నరు శ్రీ చెన్నారెడ్డి యిటీవల రాష్ట్రం వచ్చినప్పుడు అతను చేసిన ప్రసంగాలు చూస్తుంటే గవర్నరు పదవికి రాజీనామా చేసి మళ్ళీ రాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశించినారా అన్న అనుమానం కలుగుతున్నది. తను రాష్ట్రాన్ని ఎంతో బాగా పరిపాలించినట్లు తనకు తానే డబ్బాకొట్టు కుంటూ శ్రీ అంజయ్య పరిపాలనను విమర్శించటం హాస్యాస్పదంగా వుంది. నిన్నటి వరకూ రాష్ట్ర సమైక్యతను గురించి మాట్లాడిన శ్రీ చెన్నారెడ్డిగారు నేడు తెలంగాణా ఉద్యమం గురించి మాట్లాడటం వీరి రాజకీయాన్ని తెలియజేస్తున్నది. తమ స్వార్థంతో ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే నాయకులను రాష్ట్ర ప్రజలు ఎదిరించాలి.

బాడిగ వెంకట్ స్నేహసగర్, కురెళ్లగూడెం. (వ. గో.)

వాగ్దానాలు

ఆర్యా. "తెలుగుదేశం" పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావు పట్ల "తెలుగుదేశం" పార్టీపట్ల పలుప్రాంతాల్లోని ప్రజల్లో రోజు రోజుకు అభిమానం పెరిగిపోతోంది. ఇలా రోజు రోజుకు ఈ పార్టీ పలుకుబడి పెరుగుట వలన అధిష్ఠాన వర్గంలో దడపుట్టుకున్నట్లుంది. లేకపోతే ఎమిటి ? ఒక అధికారమంత్రి నిన్నకాక మొన్న పుట్టిన పార్టీ చేస్తున్న వాగ్దానాలకు విలువకట్టడమా? అంటే 'తెలుగుదేశం' పార్టీ తప్ప మరియే ఇతర పార్టీలు వాగ్దానాలు చేయలేదా ?

ఎస్. వి. ఎస్. డి. విజయబాబు చౌదరి భట్లపోలు. (గుంటూరు)

సిగ్గు చేటు

ఆర్యా 16-8-82 ఆంధ్రపత్రిక ప్రత్యేకి అనుబంధంలో శ్రీ పెమ్మరాజు శ్రీనివాస్‌గారు నూతిపల్లెలో నెహ్రూ బొమ్మతో వ్రాసిన విషయం జూడగానే నా కళ్ళ నీళ్ల తిరిగాయి. జాతి నాయకుల చరిత్రలు చదివి ఉత్తేజితులై దేశభక్తి అలవర్చుకొనే విద్యార్థులు ఇటువంటి దురాగతాలకు పాల్పడుటకు కారణం ప్రస్తుత రాజకీయ వాతావరణమే కావచ్చును. పదవుల్లో ఉన్నటువంటి నాయకులు శంకుస్థాపన శిలాఫలకాలు. విగ్రహాలు ప్రతిష్ఠించడమేగాని తర్వాత వాటిని గూర్చి పట్టించుకోరు. ప్రాంరంభశూరులై కార్యనిర్వాహకులు కాలేకపోతున్న నాయకులు పదవి నిలబెట్టుకోవడమే పనిగా బెట్టుకొని ప్రజాసమస్యలు పట్టించుకొనే తీరిక కోరికా లేని వారుగా ఉంటున్నారు

మన జాతి నాయకులపై ఉన్న భక్తిశ్రద్ధలను జూపుటకు గాంధీ, నెహ్రూ బోసు స్వాతంత్ర్య సమర యోధుల కూడలి అత్తిలి ప్రస్తుత క్రీడలూ సాంస్కృతిక శాఖామాత్యుల స్వంత నియోజకవర్గము. ఇక్కడ నెహ్రూజీ కాళ్ల చేతులు విరిగిన బొమ్మను హృదయంలేని మనుషులు పాదప్రక్షాళనకు పరికరంగా వాడుకొనుట సిగ్గుచేటు.

యస్. శ్రీ. మేడిది. చెన్నాడచెబువు (వ. గో.) 534240.

జ్యోతిష్య శాస్త్ర సలహాల కూపన్

జనన తేది—సమయం
జనన ప్రదేశం
జననకాల

రాశి	దశా శేషం	సం.	వ.	రో.

ప్రశ్న :

.....

.....

.....

పేరు :.....

ఊరు :.....

దినఫలం

26-8-1982 గురువారం

శక సం॥ 1904 భాద్రపదం-4

* మేషం : చాకచక్యంతో వ్యాపారంలో వ్యాపారాన్ని వృద్ధిచేసికోగలుగుతారు అడ్డంకులను ఒకరీతి దాటుకోగలదినం, వ్యవహారంలో ఆశించినమేలున్నది.
* వృషభం : ముఖ్యబంధుసమాగమం, మిత్రసహాయం అందగలదినం. చాల మందివిషయంలో ప్రయాణం చెప్పదగినదినం రాజకీయరంగంలో అనుభవంతేటి మేలుచేకూరుతుంది.
* మిథునం : అప్రయత్నంగా ధనం చేతికందనున్నది. అవసరాలుతీరగలవు సాయంకాలానికి ఒకానొకవిషయంలో మేలుచేకూరగలదు. శుభకార్యాన్ని గూర్చిన ప్రస్తావనలుంటాయి.
* కర్కాటకం : ప్రగతిసాధనకు కళారంగంలో సదవకాశాలు చేజిక్కించుకోగల దినం, పెద్దలవలన జరుగవలసిన పనులు సుకరంగా నెరవేరగలవు.
* సింహం : ముఖ్యబంధువులను కలిసికోగలరు. సూతనవిషయాలలో సౌక్యం ఏర్పడగలదు. ఆదాయం, కార్యానుకూలత చెప్పదగినదినం.
* కన్య : ప్రయోజన కరములయిన పనులందు సౌక్యంఉంటుంది. కొందరకు ప్రయాణంలో అనుకూలత సాధింపగలదు అప్రయత్నంగా డబ్బు అందుతుంది.
* తుల : వ్యాపారం సుకరంగాసాగుతుంది. వ్యవహారరంగంలో మేలు చేకూరుతుంది. అధికారులమన్నన లభించగల దినం, రాజకీయవాదులకు మేలుచేకూరగల దినం.
* వృశ్చికం : చాలదినాలుగా చేతికి అందని ధనం, చాలకాలంగా జరుగని వ్యవహారాలు చాలకాలంగా జరుగని రాజకీయానుకూలత జరిగిపోయే దినం.
* ధనుస్సు : అనుకోకుండా, దూర ప్రాంతాలనుండి బంధువులో మిత్రులో పరిచితులో యింటికిరానున్నారు, ముఖ్య వ్యవహార చర్చలుంటాయి.
* మకరం : బంధువిరోధం, మిత్రులు ఎడబాటుకు, అనానుకూలతకు. ఆశించినవ్యవహారాలలో ఆశాభంగం కలిగించటం అధికారులఆగ్రహం ఈ దినం గ్రహిస్తారు.
* కుంభం : ముఖ్యంగా వ్యాపారవిషయంగా మీరు బాగా శ్రద్ధవహించాలి. ఒకానొకవ్యవహారంలో అప్రయత్నంగా అనుకూలం సాధింపగలరు
* మీనం : ఇరుగు పొరుగు వారితో యిబ్బందులురాకుండా మాటకోవాలి. డబ్బుచేతికందు. అవసరాలుతీరే అవకాశంఉన్నది. గ్రహించండి. రాజకీయవాదులకు సదవకాశం లభించగల దినమే.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

మనసినిమాలు

స్వయంవరం
సినిమా చూడు!
హీరోయిన్ పారిపోదు!
విలన్‌నే పెళ్లి
చేసుకుంటుంది!



లేచిపోడం!

మన సినిమాలలో హీరోయిన్ తండ్రి, హీరోయిన్‌కు యిష్టం లేకపోయినా విలన్‌తో పెండ్లి నిర్ణయించి, 'రేపే నీ వివాహం' అని హీరోయిన్‌తో చెప్తాడు. ఎక్కడెక్కడినుండో బంధువులువస్తారు. మనమైనఏర్పాట్లు జరుగుతాయి. కాని, హీరోయిన్ పారిపోవడమో తాళికట్టేటప్పుడు హీరోగారు లేవదీసుకుపోవడమో ఖాయం.

— పెన్మెత్స సత్యనారాయణరాజు, కాకినాడ.

(మనసినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.)



గ్రామాభ్యుదయంలో అనంత గ్రామీణ బ్యాంకు

అనంతపురం జిల్లాలో రాయలసీమ చాల వెనుకబడిన ప్రాంతము. అందులోను మన అనంతపురం జిల్లా అన్నింటంగములలోను వెనుకబడియున్నది. ఎందుకంటే వ్యవసాయోత్పత్తికి మూలాధారములైన నదులుగాని, ప్రాజెక్టులుగాని, పెద్దపెద్ద కాలువలుగాని ఏవీ చెప్పుకోదగినవి లేవు. జనాభాలోని 80శాతము ప్రజల ముఖ్య వృత్తియైన వ్యవసాయము కేవలము వర్షాధారమైయున్నది. ఇదిగుర్తించి మన ప్రభుత్వము వారు మన ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమము ప్రకారము గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు స్థాపించి వాటిపురోభివృద్ధికి పాటు పడుటకు 1976 లో రూపొందించిన చట్టము ప్రకారము 1979 నవంబరు 1వ తేదీన అనంతపురము ప్రధాన కార్యాలయముగా జేసికొని మొదలగు ప్రభుత్వ పథకముల క్రింద చైర్మన్ శ్రీ జి. పాపారావు గారి సారథ్యములో శ్రీ అనంత గ్రామీణ బ్యాంకు స్థాపించబడినది.

ఈ బ్యాంకు స్థాపించడములో ముఖ్య ఉద్దేశ్యములేమన (1)గ్రామీణ ప్రాంతములలో కనిన సౌకర్యములు లేక అడుగడుగునా ఎదురయ్యే ఆర్థిక సమస్యలతో నికృష్ట జీవనము బ్రతుకుచున్న గ్రామీణ రైతులకు ఆర్థిక సహాయమందించుట.

(2) సన్నకారు, చిన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు, చేతివృత్తుల వారికి, చిన్న చిన్న వ్యాపారులకు, మొదలగు వారికి ఆర్థిక సహాయమందించుట.

(3) షెడ్యూలు కులాలు షెడ్యూలు తెగలు ఆర్థికముగ వెనుక బడిన వారికి, వికలాంగులకు, డి. ఆర్. ఐ. మొదలగు ప్రభుత్వ పథకముల క్రింద ఋణములు మంజూరు చేయుట.

ఈ బ్యాంకు సిబ్బంది దాదాపు 90 శాతము గ్రామీణ ప్రాంతములకు చెందిన వారే. కేవలము ఋణసహాయమందించడమే కాకుండ, వ్యవసాయదారులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందించడానికి ఆయా రంగాలలో ప్రముఖుల ఉపన్యాసాలను, కృషి ప్రదర్శనా క్షేత్రాలను, వనమహోత్సవాలను నిర్వహించుచున్నారు. విద్యార్థులలో వ్యవసాయ పరంగా ఆసక్తిని పెంపొందించడానికి కొన్ని భావి కర్షక కేంద్రాలను కూడ ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రజలలో బొదువు అవశ్యకతను గురించి విరివిగా ప్రచారము చేయుచు డిపాజిట్ల సేకరణ లక్ష్యాలను అధిగమించడానికి కృషి సలుపుచున్నారు.

1979 లో ఒక శాఖను, 1980 లో 9శాఖలను, 81 లో 22 శాఖలను స్థాపించారు. ప్రస్తుతము 1982లో 19 శాఖలు స్థాపించుటకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా లైసెన్సులుమంజూరుచేసింది. వీటిలో 13 శాఖలు ఏప్రిల్ 82 లోగా ప్రారంభించనున్నారు. 39 బ్రాంచీలు ప్రారంభమైనవి.

—ఎన్. రామారావు



ఆగస్టు 1వ తేదీన సమతా కావ్యగాన కళాసమితి, తెనాలివారిచే జరిగిన కళాకారుల సన్మానసభలో 'మృదంగ విద్వాన్' శ్రీ బూర్గుల రామనాథ శాస్త్రిగారికి 'మార్దంగిన శిరోమణి' బిరుదు పత్రమును అందజేస్తున్న తెనాలి పురపాలక సంఘం చైర్మన్ శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ.

సరయిన కల్పన లేని వ్యవసాయ శిక్షణ విధానం

గుంటూరు, ఆగస్టు 25: ఏదయినా క్రొత్త విధానాన్ని ప్రవేశ పెడితే సిబ్బంది సామర్థ్యం పెంచే విధంగా అదనపుసిబ్బందికి అవకాశం కలిగే విధంగా ఉండాలి. అంతే గానీ ఉన్న సిబ్బందినే తగ్గించి అభివృద్ధికి ఆటంకం కారాదు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ పని తీరును మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో ప్రవేశ పెడుతున్న శిక్షణ, పర్యవేక్షణ (ట్రయినింగ్ మరియు విజిట్స్ (టి.వి.) విధానం వలన సాంద్ర వ్యవసాయ ప్రాంతాలలో వ్యవసాయాధికారుల సంఖ్య పెరగకపోగా ఉన్న అధికారులనే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తున్నది.

రైతు కుటుంబాల సంఖ్య దమాషాగా గ్రామ విస్తరణాధికార్ల, వ్యవసాయాధికార్ల సంఖ్యను పెంచి వ్యవసాయ శాఖలో పని తీరును మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మార్గదర్శక సూత్రాల మేరకు టి.వి. విధానం అమలు పరుస్తున్నారు. అయితే ఈ విధానం అమలువల్ల కొత్త సమస్యలు ఉత్పన్న మవుతున్నట్లు తెలుస్తున్నది.

1971 నాటి జనాభా అంచనాప్రకారం ఈ విధానాన్ని అమలు పరచడం వల్ల ఆ తరువాత పెరిగిన జనాభాను పరిగణనలోకి తీసుకోరు. 1971 జనాభా 1981 జనాభాలో 60 శాతం మాత్రమే.

అంతేగాక గ్రామ విస్తరణ అధికారుల నియామకాలు, వారి సంఖ్య పై ఆధారపడియుండే వ్యవసాయాధికారుల నియామకాలను కూడా ప్రపంచ బ్యాంకు మార్గదర్శక సూత్రాల మేరకు జరగడంలేదని తెలుస్తోంది

ప్రపంచ బ్యాంకు మార్గ దర్శకసూత్రాలను అనుసరించి 8 నుండి 13 మంది వ్యవసాయ విస్తరణాధికారులు గల ప్రాంతానికి అజమాయిషీకి, శిక్షణకు నలుగురు అసిస్టెంటు డైరెక్టర్లను ఈయవలసి వుండగా ప్రస్తుతం రెవిన్యూ డివిజన్ విస్తీర్ణం ప్రాతిపదికగా తీసుకుని 20 మంది వ్యవసాయ విస్తరణాధికారులను నలుగురు అసిస్టెంటు డైరెక్టర్లనిచ్చారు.

వ్యవసాయాభివృద్ధికి క్రొత్తపథకం ప్రవేశ పెట్టినప్పటికీ ఈ చర్యల వల్ల గుంటూరు జిల్లాలో అధికారుల సంఖ్య గణనీయంగా తగ్గి పోగలదని తెలుస్తున్నది. వాణిజ్య పంటలు ఎక్కువగా పండే గుంటూరు జిల్లాలో ప్రస్తుతం పత్తి, పొగాకు, మామిడి గింజలు వంటి వాటికి వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యాలయాలు ఉన్నవి.

ఈ విధానం వల్ల ఈ ప్రత్యేక కార్యాలయాలలో పాటు కమాండు ఏరియా అభివృద్ధి కొరకై నియమించిన ప్రత్యేక సిబ్బంది కూడా తగ్గి పోయే అవకాశముంది. ఫలితంగా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి పెడుతున్న పత్తి, పొగాకు వంటి పంటల విషయంలో రైతులకు సరయిన సలహాలు ఇక లభ్యం కాక పోవచ్చు.

మరో విచిత్ర విషయం ఏమిటంటే పంటలు ఎక్కువగా పండే గుంటూరు జిల్లాను, చాలా తక్కువగా పండే మెదక్ జిల్లానూ ఒకే గాటిలో వేస్తారు. ఈ విషయాలన్నింటినీ వ్యవసాయ శాఖ సిబ్బంది ఇటీవల తమ మంత్రి దృష్టికి తెచ్చినపుడు ఈ పథకాన్ని ఒక సంవత్సరంపాటు ప్రయోగాత్మకంగా అమలు జరిపి, ఆ తరువాత అవసరాన్ని బట్టి మార్చుకోవచ్చు అన్నారట.

ప్రభుత్వానికే సరయిన అవగాహన, కల్పన లేని పథకాన్ని ప్రవేశ పెట్టడం తొందరపాటు చర్య కాగలదని, వ్యవసాయ శాఖ సామర్థ్యాన్ని తగ్గించే ప్రమాదమున్నదని ఆందోళన కనిపిస్తున్నది. (స్వ.వి.)

వ్యాసకర్తలకు రచయితలకు మనవి

* పరిశీలనార్థం మాకుపంపించే వ్యాసాలనిడివి దినపత్రికలో ఒక కాలమ్ దాటకుండా చూడాలి.
* ఎంత క్లుప్తంగా వీలైతే అంత తక్కువ నిడివిగల వ్యాసాలు వ్రాసి పంపించడం మంచిది.
* వ్యాసాలు, ఫొటోలు కూడా కలిపి ఫొటోల వివరాన్ని ఫొటోల వెనకనే వ్రాసి పంపాలి. విడివిడిగా పంపరాదు.
* సుదీర్ఘమైన వ్యాసాలు స్వీకరించడం సాధ్యం కాదు. [సం.]

చిత్ర సమీక్ష

వయ్యారిబామలు-వగలమారి భర్తలు

ఇద్దరు అగ్రశ్రేణి నటులు ఎన్.టి.రామారావు, కృష్ణలనటన, డి.వి. నరసరాజువాసిన రసవందలయినమాటలు, వేటూరి వ్రాసిన మధుర మయిన పాటలు, రాజన్, నాగేంద్రల మనోహర సంగీతం, కట్టా సుబ్బారావు దర్శకత్వపు నేర్పులువన్నీ కలిసి జి. ఆర్. ఆర్ట్ పిక్చర్స్ వారి వర్ణచిత్రం "వయ్యారి భామలు—వగలమారి భర్తలు" చిత్రంలో ప్రేక్షకులపై విందూ పూలజల్లు కురిపిస్తాయి. ఆర్. వి. కమల సమర్పణలో ఆర్. వి. గురుపాదం ఈ చిత్రాన్ని నిర్మించారు.

చిత్రంలోక్లుప్తంగా కథలాంటి: రాంతమ్మ (పండరీబాయి) సీతమ్మ (పరుచూరి శ్రీ) అక్కచెల్లెళ్లు, తోడికోడళ్లు కూడా. రాంతమ్మ కొడుకు (ప్రభాకర్ (ఎన్.టి. ఆర్) ఏదోలాగో చదివి పాసవ్తాడు. సీతమ్మ కొడుకు దివాకర్ (కృష్ణ) కు అప్పలాంటే పడ్డమాలిన ప్రేమ. ఇద్దరూ ఒకరికొకరు బిడ్డల్లానే పుంటారు. ముకుందరావు (రావుగోపాల్), ఇద్దరు అమ్మాయిలు ఇందిరా (శ్రీదేవి) చంద్ర (రాధిక) ఇందిరా విదేశాలలో చదివి వస్తుంది. తమ విషయంలో మామధ్యనే తమ కొడుకులకు కూడా అక్కచెల్లెళ్లే భార్యలుగా రావాలని శాంతమ్మ, సీతమ్మ భావిస్తారు. ముకుందరావుకు కూడా అదే ఆలోచనవస్తుంది. పిల్లలకు ఈ ఆలోచనలు తెలిసి అవేషాలు బయటపడుతూరారు ఆ అప్పదమ్ములు, ఈ అక్కచెల్లెళ్లకు కలవకుండా కోవడం, పెళ్ళిళ్లు కావడం జరిగిపోతుంది.

సోమలింగం అనే వాడికి బుద్ధి నచ్చదు. దానితో చంద్ర దగ్గర వో అగ్గిపుల్ల గీస్తాడు. అప్పదమ్ములు పేరు పడతారు.

ప్రభాకర్‌గా ఎన్. టి. ఆర్., దివాకర్‌గా కృష్ణం నటన వారి వారి అభిమానులకే కాకుండా మిగిలిన ప్రేక్షకులకు కూడా ఎంతో కనులవిందుచేస్తుంది. శ్రీదేవి, రాధికగ్లామర్‌ను సమకూర్చారు. ఇతర ముఖ్య పాత్రలను రావుగోపాలరావు, అల్లురామలింగయ్య మాడాస్ ప్రసాద్, రమాప్రభ, కాంతారావు పోషించారు.

డి. వి. నరసరాజు మాటలు ఆద్యంతమూ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయి. దర్శకుడు యీ నవ్వితేరల కార్యులో చూపిన నేర్పుకూడా ఇందుకు కొంత కారణంఅనవచ్చు. వేటూరి వ్రాసిన పాటలకు రాజన్‌నాగేంద్ర సమకూర్చిన బాణీలు శ్రావ్యంగా వున్నాయి. "ఆడవే రాజహంసా నడయాడవే రాజహంసా" "కొత్త పెళ్ళి కొడుకునే", "మేఘాల పందిరి లోనా" యివ్వనమంతా నవ్వుల పంట. వంటి పాటలు మరల మరల వినాలనిపిస్తాయి. ఈ పాటలు నవ్వితేరలలో ఎన్. టి. ఆర్. కృష్ణల స్వేచ్ఛ ప్రేక్షకుల చేత శభాలు వేయిస్తాయి. పి.సి.శ్రీరామ్ ఫోటోగ్రఫీ చిత్రాన్ని నయనానందకరం చేసింది.

ఆంధ్రలో కాయిస్తున్నా ద్వారా వచ్చిన "వయ్యారి భామలు—వగలమారి భర్తలు" ఆబాంగోపాలాన్ని అనందింప జేస్తారు.

— వి ఆర్.

"నా పేరే జానీ"

అతను ఒక డబ్బున్న జమీందారు. భార్య పోతే మరొక స్త్రీని చేరదీశాడు. కాని ఆమెకు ప్రజల దృష్టిలో భార్య స్థానాన్ని కల్పించలేదు. అందువల్లనే వారికి పుట్టిన బిడ్డకు యింటి పేరు కూడా కరవైంది. కాని ఆ బిడ్డడే తన పేరు "జానీ" గా పెట్టుకున్నాడు.

కాలక్రమంలో తండ్రి ఉన్న ఆస్తి అంతా పోయి అప్పుల పాలయ్యాడు. అవమానంతో కృంగి కృశిస్తున్నాడు. అలాంటి స్థితిలో ఆ అప్పులు అన్నీ తీరుస్తానని జానీ తండ్రికి మాట యిచ్చాడు. ఋణ విముక్తుడిని చేస్తానన్నాడు.

తండ్రి చేసిన ఋణాలు తీర్చడానికి జానీ మోసాలు చేసి డబ్బు సంపాదిస్తుఉంటాడు. గాయని అర్చనతో పరిచయం ఏర్పడుతుంది. పరిచయం పెరిగి పెద్దదలు ప్రేమగా మారి ముందుకు సాగుతుంది. అర్చన వివాహ ప్రస్తావన తెచ్చినా జానీ సమ్మతించడు.

లోకంలో మనిషిని పోలిన వ్యక్తి మనిషి మరొకరు ఉండవచ్చు. అట్లానే జానీని పోలిన వ్యక్తి ఒక హెయిర్ కటింగ్ సెలూన్ "విద్యా సాగర్" వరకు అమాయకుడు. అతని కొంతకు ఒక అమ్మాయి చేరుతుంది. కాని తిరగకు మోసం తెలుసుకుని ఆ అమ్మాయిని అడుకునే ప్రయత్నంలో హత్య జరుగుతుంది. ప్రతి హత్య జరుగుతుంది. దీనితో కథ కొత్త మలుపు తిరుగుతుంది.

జాని చేసిన మోసం బయట పడ్తుంది. హత్యలకు కారకు లెవరో, మోసాలకు కారకులెవరో కనుగొనడానికి పోలీసులు పిరిద్దరిని అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తారు.

జాని పట్టు పడతాడా? అర్చన ప్రేమ ఫలిస్తుందా ? సెలూన్ 'విద్యాసాగర్' ఏమవుతాడు? ఈ ఆసక్తికరమైన ప్రశ్న లన్నింటికి సమాధానం "నా పేరే జాని"లో పతాక సన్నివేశం.

త్రిశూల్ ఇంటర్నేషనల్ వారి "నా పేరే జాని" చిత్ర నిర్మాతలు కె. వి. శ్రీనివాసులు, ఎల్. రాజశేఖర్.

రజనీకాంత్, శ్రీదేవి, దీప, ప్రభాకర రెడ్డి మొదలగువారు నటించిన ఈ చిత్రానికి ఇళయరాజా సంగీత సారథ్యం వహించగా మహేంద్రన్ దర్శకత్వ బాధ్యత వహించారు.

ఆద్యంతం ఆసక్తి దాయకంగా సాగిన ఈ చిత్రం ఆంధ్రలో అన్నపూర్ణా ఫిలిమ్స్ వారి విడుదల.

— "లక్కరాజు"

పరిచయం

శ్రీ రాయప్రోలు సూర్యనారాయణ

సరస్వతీ నిలయమైన శ్రీ రాయప్రోలు కవితా వంశమునందుద్భవించి ప్రతివాది భయంకరుడైన న్యాయవాదిగా కీర్తి గడించి బ్రహ్మ తేజస్సుతో విరాజిల్లు ఈ పవిత్ర మూర్తి శ్రీ రాయప్రోలు సూర్యనారాయణ జననం 1906 సం. రం. నివాసం పవిత్ర ఆఖండ గౌతమీ తీరం కొవ్వూరు.

1929 నుండి న్యాయవాదిగా చేపట్టిన కేసులన్నిటా తన వాద పటిమతో నెగ్గించి స్వపక్షం వారి మన్ననలు పొందిన వేదాని. దేవాదాయ ధర్మాదాయ శాఖ న్యాయవాదిగా చిరకాలం పనిచేశారు. సుమారు 25 సంవత్సరములు కొవ్వూరు భూమితనభాబ్యాంకుకు

స్థిర న్యాయవాదిగా ఉన్నారు. వీరు చేపట్టిన కేసులన్నీ సివిలు కేసులే. క్రిమినలు కేసులు వీరు చేపట్టరు. వారి పటిమకు మేధస్సును ఉపయోగించుటకు సివిలు కేసులలోనే ఎక్కువ అవకాశం ఉందని వీరి భావన. వాదనా పటిమలో ఎల్లప్పుడూ ఎదిరి న్యాయవాదిమీ కన్నా తన వాదనే పైనుండాలని ప్రయత్నిస్తారు. తగినంత కృషి చేస్తారు.

ప్రజాహిత కార్యక్రమాలలో కూడా వీరిభాగం తక్కువేమీకాదు. స్థానిక రోటరీ క్లబ్‌అధ్యక్షులుగా 2పర్యాయాలు ఎన్నుకోబడి దాని అభ్యున్నతికి కృషి చేయుటే కాక ఆ ప్రతినిధిగా పలు కేంద్రాలలో జరిగిన సమావేశాలకు హాజరయి తమ అమూల్య సందేశమిచ్చారు. కొవ్వూరి బారు అధ్యక్షులుగా 25 సం.రములు పనిచేసి దానికి గౌరవం కలుగజేశారు. సోదర న్యాయవాదులకు న్యాయమూర్తులకు ప్రేమ పాత్రుడు. ఎవరినైనా ఆదరంతో పలకరించి వినయంతో మాటాడు సహకారాలందించే సౌజన్యమూర్తి.

కొవ్వూరునుండి వెలువడే "స్వరాజ్య" పత్రికి సంపాదక వర్గంలో ఉండి ఉత్తేజకరమైన రచనలు చేసిన జాతీయవాది.

76 సం. రములు నిండిన ఈ వృద్ధ మూర్తి యువ న్యాయవాదులకన్నా ఉత్సాహంగా ఉంటారు. న్యాయశాస్త్రం, కేసులకు సంబంధించినవి చదువుటలో ఎక్కువ కాలం గడుపుతారు. మిగిలిన వేళలలో దైవ ధ్యానంతోనూ, ఆధ్యాత్మిక చింతనతోనూ వెళ్లబుచ్చుతారు. నియమనిష్ఠలతో జీవితం గడుపుచున్న పుణ్యమూర్తి.

— ఇ. నారాయణమూర్తి

శివంపేటలో మంజీర గ్రామీణ బాంకు శాఖ

సంగారెడ్డి, ఆగస్టు 25:— జిల్లా కలెక్టరు శ్రీ జయిందర్‌సింగ్ చందోలు తాలూకా శివంపేట గ్రామంవద్ద మంజీర గ్రామీణ బాంకు శాఖకు ప్రారంభోత్సవం చేశారు. ఉత్పత్తి కార్యాలకు ఋణాలను వినియోగించాలని కలెక్టరు కోరారు. సర్పంచ్‌లు మొక్కలు తీసుకెళ్లి ఈ నెలాఖరులోగా నాటించాలని సూచించారు. జాయింటు కలెక్టరు శ్రీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, ఋణం మంజూరు పద్ధతి సులభంగా వుండేట్లు మార్పు చేయబడిందన్నారు. దరఖాస్తులు సంగారెడ్డిలో వున్న ప్రధానకార్యాలయానికిపంపవచ్చునిచెప్పారు.

పాస్ పుస్తకాల ఇవ్వడానికి ఏర్పాట్లు గావించబడుతున్నవని తెలిపారు. ఎం. ఎల్. ఏ శ్రీ రాజ నరసింహ అధ్యక్షత వహిస్తూ, కొర్పోలు గ్రామంలో బాంకు శాఖను ఏర్పాటు చేయాలన్నారు. జోగిపేట సమితి అధ్యక్షులు శ్రీమానిక్‌రెడ్డి సకాలంలో రైతులకు బాంకులు ఋణాలివ్వాలన్నారు. మంజీర గ్రామీణ బాంకు చెయిర్మన్ శ్రీ గుప్త ఈ బాంకు కార్యకలాపాలు ఈ మెదక్ జిల్లాకే పరిమితమయినవని చెప్పారు. బాంకు లక్ష్యాలు వివరించారు. 1985 ఆఖరుకు 45 శాఖలు ఏర్పాటు చేయ దలిచామన్నారు. ఈ ఏడాదిలో 15 ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి శాఖ 8 గ్రామాలకు సేవ చేస్తుందని తెలిపారు. వ్యవసాయానికే గాక వందులు, గొర్రెలు, కోళ్ళ పెంపకానికి, కిరాణా దుకాణాలు తెరవడానికి, కూరగాయల విక్రయ కేంద్రాల స్థాపనకు కూడా ఋణాలు ఇవ్వబడగలవని వివరించారు. (కం)



చుండిరంగనాయకులుకు సన్మానం

చిలకలూరిపేట, ఆగస్టు 25 : ప్రముఖ విద్యాదాతలు, సి. ఆర్. కాలేజి వ్యవస్థాపకులు శ్రీ మండి రంగనాయకులు సన్మానించటం అంటే ఒక విద్యా సంస్థను సన్మానించటం వంటిదని, ఎన్నో విద్యాసంస్థలు ఉన్నవి కాని, ఏక వ్యక్తి యూజమాన్యం క్రింద యింత అభివృద్ధి చెందిన విద్యాసంస్థలు చాలాఅరుదని, చిలకలూరిపేట తాలూకాకు ప్రప్రథమంగా కళాశాలను తీసుకు వచ్చిన ఘనత ఒక రంగనాయకులు గారికే దక్కిందని, స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ స్వామిదాయక్ అన్నారు.

సన్మానకర్త దాసరిసంగయ్య ఏర్పరిచిన ఈ సన్మానసభకు మున్సిపల్‌కమీషనర్ శ్రీ వి.వి. కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

సి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బాల క్రిష్ణారావు మాట్లాడుతూ, ఒక దీపం ఎన్నో దీపాలను వెలిగించినట్లు ఈ పట్టణంలో విద్యాసంస్థలు నెలకొల్పుటకు రంగనాయకులు కారణభూత మైనారని అన్నారు.

75 ఎకరముల స్థలంలో పాలిటెక్నిక్ కళాశాల నెలకొల్పుటకు, శ్రీ రంగనాయకులు ఒక్కరే పది లక్షల రూపాయలు డిపాజిట్ చేయటం ఆయన దాతృత్వమునకు నిదర్శనమని లోట భరతుడు ప్రశంసించారు.

కందిమళ్ళ నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. (ఇ)

నేత్రచికిత్సా శిబిరం

నల్గొండ, ఆగస్టు 25 : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల మూడు రోజులపాటు జరిగిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. సి అబ్రహాం ప్రారంభోత్సవం చేశారు. నేత్ర చికిత్సా శిబిరానికి ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టరు పి. శివారెడ్డి ఆధ్యక్షం వహించారు. మొదటి రోజున నల్గొండ, మహబూబ్‌నగర్, పశ్చిమ గోదావరి, గుంటూరు, వరంగల్లు జిల్లాలకు చెందిన సుమారు రెండువేల మంది ప్రాథమిక చికిత్స చేయించుకున్నారు. 150 మంది కంటి ఆపరేషన్ చేయించుకొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక రోటరీ క్లబ్ పక్షాన డాక్టరుశివారెడ్డిని గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం సత్కరించారు.

నేత్ర చికిత్సా శిబిరాన్ని నాగార్జునసాగర్ రోటరీ క్లబ్, స్థానిక ప్రభుత్వ కమలానెహ్రూ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

అందరికీ అందుబాటులో నన్నయ ఆంధ్ర భారతం

హైదరాబాద్, ఆగస్టు 25 : నన్నయ సంవత్సరోత్సవ సందర్భంగా నన్నయ భారత భాగాన్ని టీకా తాత్పర్య సహితంగా చక్కగా ప్రచురించి తక్కువ ఖరీదులో సామాన్య పాఠకులకు అందుబాటులోఉండేటట్టు చూడగలమని సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ ఇందుకూరి రామకృష్ణంరాజు స్థానిక శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో పోతన తైల వర్ణచిత్రావిష్కరణ అనంతరం ఉపన్యసిస్తూ చెప్పడి చేశారు. పోతన భాగవతం నాడు, నేడూ, ఏనాడూ నిలిచే గ్రంథమని ఆయన ప్రశంసించారు. తొలుతభాషా నిలయం ఆదర్శ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగతం చెప్పగా భాషా నిలయం రాజధానిలో చిరకాలం నుండి సాంస్కృతిక వికాస కేంద్రంగా ఎనలేని సేవ చేస్తోందని, ఆస్థాన కవి పొశెట్టి రధి కొనియాడారు. పోతనా పరావదరమని చెప్పదగిన శ్రీమాన్ వానమామలై వరదాచార్యవర్యులు స్వీయకృత పోతన కావ్యంలోని రసవత్తర ఘట్టాన్ని మధుర గంభీర ఫణితిలో చదివి వినిపించారు. శ్రీమాన్ ఆచార్యులవారిని, పోతన తైల వర్ణచిత్రకారుడు శ్రీ కొండపల్లి శేషగిరిరావును భాషా నిలయంపక్షాన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి పట్టు శాలువలతో సన్మానించారు. నిలయ సహాయ కార్యదర్శి శ్రీ అక్కిరాజు జనార్దనరావు కృతజ్ఞతలు తెలిపారు.

దేశ రాజధానిలో పోతన పంచశత జయంతి

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : దేశరాజధాని నగరం ఢిల్లీలోని తెలుగు సంఘాలు, హైదరాబాద్‌లోని అంతర్జాతీయ తెలుగు సంస్థ సహకారంతో సమిష్టిగా ఆగస్టు 12 నుంచి 15వ తేదీ వరకు నాలుగు రోజులపాటు కొత్త ఢిల్లీలో మహా వైభవంగా భక్తపోతన పంచ శతజయంతి ఉత్సవాలనుఘనంగా నిర్వహించారు.

ఎ.పి.ఎస్.ఎ.సి.ఎస్. హాలులో జరిగిన సభకు ఆచార్య ఎన్. జి. రంగా అధ్యక్షత వహించగా, కేంద్ర హోమ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. వెంకట సుబ్బయ్య ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులు శ్రీవంశీమోహనరం రామచంద్రరావు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆస్థాన కవి డా. దాశరథిని, ఆచార్య ఎన్. జి. రంగాను సత్కరించారు. ఈ సంవత్సరం నన్నయ జయంతిని సమిష్టిగా నిర్వహించాలని క్రొత్తఢిల్లీలోని తెలుగు సంఘాలకు డా. దాశరథి విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 13వ తేదీన విద్యార్థులు పోతన కావ్యగానం చేసిన సమావేశానికి ఏర్‌వైస్ మార్షల్ సి. వి. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఆగస్టు 14వ తేదీన భాగవతంపై జరిగిన చర్చా గోష్ఠికి శ్రీ బుర్రావెంకటప్పయ్య అధ్యక్షత వహించారు. డా. సి. వి. సుబ్బన్న అష్టావధానం నిర్వహించారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఈ ఉత్సవాల కోసం రు. 5,000 మొత్తాన్ని విరాళంగా యిచ్చాయి.

బొబ్బిలిలో మేథమాటిక్స్ క్లబ్

బొబ్బిలి, ఆగస్టు 25: బొబ్బిలిసంస్థానం హైస్కూలులో రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత శ్రీ ఎన్. శ్రీరామమూర్తి అధ్యక్షతన మేథమేటిక్స్‌క్లబ్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజా కళాశాల లెక్చరర్ శ్రీ పి. రాఘవాచారి విచ్చేశారు. శ్రీ ఎన్. వి. ఆర్. సత్యనారాయణ మూర్తి, కె. జగదీశ శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రసంగించారు. చిరంజీవులు ఎన్. శ్రీదేవి,ఆర్. గీతా వందన, టి. మైథిలీ కుమారి ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ సమావేశం శ్రీఎన్. వన్నారావు వందన సమర్పణతో ముగిసింది. ఈ సభకు ప్రోత్సాహకులు స్కూలుప్రధానోపాధ్యాయులు శ్రీ టి. పి. పి. జి. రామకృష్ణారావు.

గ్రంథ సమీక్ష

బలిపీఠం (నవల)

రచన : ఎమ్మెస్సార్ మూర్తి, ప్రచురణ : పవన్ పబ్లికేషన్స్, 70—31 ఆర్. టి., విజయనగర్ కాలనీ, హైదరాబాదు. 500457. పేజీలు : 256 వెల. 12 రూపాయలు

వ్యభిచారాన్ని వ్యాపారంగా చేసుకుని ధనం సంపాదించిన ధనంజయ సుగుణని పెళ్లిచేసుకుంటాడు. కులపతి, సుగుణ మీద కన్నేస్తాడు. అనుమానించిన ధనంజయ గర్భవతియయిన సుగుణని రైల్లో పంపేస్తాడు. ఒక స్టేషన్లో రైలాగగా, ప్లాట్‌ఫారంమీదికి దిగిన సుగుణ, ఒక కూలీల గుంపుకి పుత్తరం రాసిపెట్టి, రైలు వెళ్లిపోగా, ఆ కూలీలోనే వెళ్లి, కాయకష్టంతో పొట్ట పోసుకుంటూ జాబాలి అనే కుర్రాడ్ని కని అతన్ని మఠానికి ఇచ్చి వేస్తుంది. ఆ మఠంలో మంత్రాలు చదువుకుంటూ ఉన్న జాబాలి, ఒకరోజు చెట్టెక్కి, రత్నశర్మ అనే ఆయన కూతురు కళ్యాణిని దొంగలు ఎత్తుకుని పోతూ ఉండగా త్రిశూలంతో ఒకదొంగని చంపి, బోర్డింగ్ స్కూలుకి పంపబడి, అక్కడి చెడ్డ పిల్లలందర్నీ మంచివాళ్లని చేసి, రత్నశర్మా అక్కడికేచేరి వాచ్‌మన్ ఉద్యోగం చేస్తుండగా, అతనివద్ద నాట్యం అభ్యసిస్తాడు. ఈ లోగా కులపతి అనుచరుడయిన పశుపతి ఉంచుకున్న పాన కాలు అనే ఆమెతోస్నేహంచేసిన సుగుణ, ఆమెను ఎం. పీ. ఎలక్షన్‌లో నిలబెట్టిన కులపతి, పశుపతులకు ఎదురు తిరగమని ప్రోత్సహిస్తుంది. కులపతి ప్రేరణతో పానకాలును హత్యచేసిన పశుపతి ఆ నేరాన్ని సుగుణపైకి నెట్టి జైలుకి పంపగా, పశుపతి కొడుకయిన రఘురాం పశుపతే హంతకుడని డైరీలో రాసుకోగా, ఈలోగా డాక్టర్ ఎస్. రాసిన ఉత్తరం ఆధారంగా ఆ వూరికి తిరిగి వచ్చిన ధనంజయ, రఘురాంని బంధించిన కులపతి పశుపతితో ముష్టి యుద్ధానికి తలపడుతాడు. ఆ దెబ్బలాటలో రఘుపతి పేల్చిన పిస్టలు గుండు తగిలి పశుపతి మరణించగా రఘుపతి జోనులో నిలబడతాడు. ధనంజయ భార్యాబిడ్డల్ని కలుసుకుంటాడు.

'బలి పీఠాలకీ, బలి పీఠాధిపతులకీ సమాజంలో ఇంకా స్థానం ఉందంటే మన సిలబసులోనే బలిపాటాలున్నాయన్న మాట !'

'అటు తరగతుల వారీగానూ, ఇటు కలగాపులగంగానూ ఉన్న సమాజం సామాన్యుడి జీవితానికి అర్థం ముట్టు చెప్పుతానని వాగ్దానం చేస్తూనే ఉంది. సమాజం ఒక సిలబసు, వ్యక్తిత్వం ఒక పరీక్ష, సమన్వయం లేని ఈ చదువులో చాలా మందితప్పి పోయారు. అంతర్యుద్ధం మొదలయితే గాని బలిపాటం అయిపోదు'.

మొదలయిన అర్థంగాని, కలగా పులగమయిన, గంభీరమయిన, నినాదాల్ని మందూ వెనుకా అచ్చు గొట్టించుకున్న ఈ పుస్తకంపైన వివరించిన కథా విన్యాసంతో అసహజంగా అన్యవ్యస్తంగా అయోమయంగా తయారయింది.

దారీతెన్నూ లేని సంభాషణలు, లూజు లూజయిన సంఘటనల కూర్పు ఈ పుస్తకాన్ని అసహజంగా తయారుచేశాయి. కృతకంగా, వికృతంగా అల్లబడిన ఈ విచిత్ర మయిన రచనలో ఎక్కడ వీలయితే అక్కడ సెక్సు గుప్పించబడింది.

పాత్రల ప్రవర్తన రచయిత చిత్తాన్నుసరించి, అసహ

భారత పురావస్తు ఉద్యోగుల సంఘం

అనంతపురం, ఆగస్టు 25

అనంతపురం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగిన భారతపురావస్తుశాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో వారణాసిలో కొత్తగా ఎన్నికైన ఆల్ ఇండియా డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎస్.కొండారెడ్డిని, యూనిట్ కార్యదర్శి ఆర్.సి.గుడుమూర్తిని, సహాయ కార్యదర్శి పి.సి.సుబ్బయ్యను కార్యవర్గములు ఐ. శ్రీరాములు సన్మానం చేశారు. కార్మికుల హక్కుల గురించి ఆర్షకటం కలిగిన తారికి ప్రమోషన్లు ఇవ్వాలని ఈ విషయములో యూనియన్ అధికారులు గట్టిపర్యత్నం తీసుకోవాలని సాధారణ సమస్యలు తొందరగా జరుగునటు చేయాలని యూనియన్ అధికారులను కోరారు. ఈ సభలో ఎ.ఎన్.ఎ మిత్రులు ఐ. శ్రీరాములు గారిని సన్మానము చేసారి. అడ్వయిజరీ కమిటీ మెంబర్లు శ్రీయుతులు వెంకటరాములు కే. నారాయణ వందన సమర్పణ చేశారు.

నేడే చూడండి నేడే చూడండి

29 వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సంగం మరియు చిత్రాలీ: ఉ. 11-00 2-30 6-00 9-00
కోణార్క్ 70 ఎం ఎం: ఉ. 11-40 2-45 6-15 9-00
శోభన: ఉ. 11-15 2-45 6-15 9-00

సంగం చిత్రాణి కోణార్క్ 70 ఎంఎం
ఏ/సి - హైదరాబాద్ సికింద్రాబాద్ ఏ/సి — థిల్సుక్‌నగర్
శోభన అమరావతి 70 ఎంఎం శకుంతల
బాలానగర్ ఏ/సి — లకిడికాపూల్ మిర్యాలగూడ
రోజూ ఉదయం 11 గంటలకు.
లలిత మహల్ కాకతీయ 35 ఎంఎం రామా
ఏ/సి — నిజామాబాద్ ఏ/సి — వరంగల్ ఏ/సి—వరంగల్
విజయ హనుమకొండ — వైజాగ్: లక్ష్మీ ఫిలింస్

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

ప్రభుత్వజాప్యం ఖరీదు రు. 25 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 28: 130 మీళ్ల క్రితం కృష్ణానది ఆనకట్టతో పాటు నిర్మాణమైన ఇక్కడి రైవిస్ కాలువపై గల మొదటి రెగ్యులేటర్‌లో సగ భాగం ఆదివారం మధ్యాహ్నం 1.25 గంటలకు పెద్ద శబ్దంతో కూలిపోయింది.

ఈ రెగ్యులేటర్ కూలి పోతుందని ముందునాటే గమనించిన ఇక్కడి ఇరిగేషన్ సర్కిల్ మానేజింగ్ ఇంజనీరు శ్రీ వై.పి.సి. చౌదరి 1980 నవంబరు 28 వ మొదటి సారిగా ప్రభుత్వానికి క్రొత్త రెగ్యులేటర్ నిర్మించ వలసిన అవశ్యకతను గూర్చి వివేదిక పంపించారు.

క్రొత్త రెగ్యులేటర్ నిర్మాణాన్ని మంజూరు చేయడంలో ప్రభుత్వం చేసిన జాప్యం మూలంగా కృష్ణా జిల్లా రైతాంగానికి తీరని హాని జరిగింది.

రైవిస్ కాలువ మీద కట్టబడిన రెగ్యులేటర్ 5200 క్యూసెక్కుల నీటిని ఎడుదల చేయగల స్థితిలో కలదు. దీని క్రింద 5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

ఈ నెల 18 వ తేదీ వరకు రైవిస్ కాలువ ద్వారా 3900 క్యూసెక్కుల నీటిని గరిష్ఠ స్థాయిలో విడుదలచేశారు. ఆ నాటితో పాట్లు పూర్తి కావడంతో 1200 క్యూసెక్కులకు తగ్గించి వేశారు. అయినా ఎన్నో ఆటుపోట్లను తుఫానులను ఎదుర్కొని వున్న రెగ్యులేటర్ నిరాయకనితి వండుగ రోజున తన పోటమిని అంగీకరించింది.

16 తలుపుల రెగ్యులేటర్‌లో 6 తలుపుల భాగం ఒక పెట్టున కూలిపోయింది.

ప్రస్తుత ఖరీఫ్ తరుణంలో నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడగలమని ఎస్. ఇ. శ్రీ వై. పి. సి. చౌదరి పేర్కొన్నారు.

కాలువలో నీటి ప్రవాహాన్ని క్రమబద్ధం చేసేందుకు వీలుగా ప్రధాన కాలువ మూడు కాలువలుగా విడిపోయిన ముఖద్వారం వద్ద అంటే కళాశ్రేత్రం వద్ద ఇప్పుడు ఇనుక బస్తాలతో ఒక "క్రాస్ బండ్" నిర్మాణం ప్రారంభించారు. ఈ కాలువలో ప్రవాహాన్ని ఇక కోమటిగుంటలాకు వద్ద మాత్రం క్రమ బద్ధం చేసేందుకు వీలు పడుతుంది.

కోమటిగుంట లాకు కూడా 1975లో కూలిపోయి పునర్నిర్మాణమైన విషయం విదితమే.

ఇప్పుడు కూలిపోయిన రెగ్యులేటర్‌స్థితిని ముందే గమనించి నవంబరు 80 లోనే క్రొత్త రెగ్యులేటర్ నిర్మాణం చేయాలని ఇక్కడ అధికార్లు ప్రభుత్వానికి వ్రాశారు. 82 మే నాటికి పూర్తి చేసి తీరాలని కూడా పదేపదే నివేదికలు పంపించారు. రెగ్యులేటర్ నిర్మాణానికి రెండు సీజన్ల కాలం పడుతుంది. అయితే 1982జన వరి 11 వ తేదీన మాత్రమే ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. వెంటనే టెండర్లు పిలువబడినాయి. క్రొత్త రెగ్యులేటర్ నిర్మాణానికి దాదాపు రు. 60 లక్షల వ్యయమవుతుందని అంచనావేయబడింది.

కూలిపోయిన రెగ్యులేటర్‌కు కొద్దిగజాల ఎగువన క్రొత్త రెగ్యులేటరు నిర్మాణం మార్చిలో ప్రారంభించి మే వెళాఖరువరకు జరిగింది. పునాదులు పూర్తి అయ్యాయి. ఆ తరువాత కాలువ తెరవవలసి రావడంతో ఆ పని ఆగిపోయింది.

తిరిగి వచ్చే డిసెంబరులో కాలువ కట్టివేసి మే వెళ నాటికి క్రొత్త రెగ్యులేటర్ నిర్మాణాన్ని పూర్తి చేయగలమని ఇరిగేషన్ సర్కిల్ అధికార్లు హామీ ఇస్తున్నారు.

జరిగిన వేనిలో రు. 46 లక్షలవ్యయముతో రైవిస్ కాలువ మరామత్తు పనులు జరిగాయి. కాలువ త్రవ్విన 130 మీళ్ల తరువాత మరమ్మతు ఇంత పెద్ద ఎత్తున జరుగడం ఇదే.

మరమ్మతు చేయిస్తేనంబట్టి గడచిన దాన్యాలో సుమారు ఒక లక్ష ఎకరాలకు మాత్రం బందరుకాలువ నుంచి పుల్లేరు వద్ద డైవర్షన్‌చేసి వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. రైవిస్ కాలువ క్రింద 2 లక్షలఎకరాలదాన్యా పంటకు నీరు మామూలుగా అందించబడుతూ వుంటుంది. మరమ్మతులు మూలకంగా లక్ష ఎకరాల్లో దాన్యా వేయడానికి కుదువలేదు.

ఇప్పుడు వచ్చే దాన్యా పంటకు కూడా పరుసగా రెండవ సంవత్సరం నీటిసరఫరాకు విఘాతం ఏర్పడుతుంది.

గడచిన దాన్యాలో మాదిరిగా బందరు కాలువ డైవర్షన్ ద్వారా ఒక లక్ష ఎకరాలకు నీటిని అందించగలిగినా మరో లక్ష ఎకరాల్లో దాన్యాపంట లేనట్లే. దాని మూలకంగా జిల్లా రైతాంగం సుమారు రు.25 కోట్లమేరకు పంట నష్టపడినట్లే భావించవచ్చు.

వచ్చే వేనిలో క్రొత్త రెగ్యులేటరు నిర్మాణాన్ని పూర్తిచేసితరవలసి వున్నందున దాన్యా నష్టపడక తప్పదు.

ప్రభుత్వం ముందే మేలుకొని జరిగిన వేనిలోనే రెగ్యులేటర్ నిర్మాణం పూర్తి అయ్యేటట్లుగా చేయగలిగివుంటే వచ్చేదాన్యా నష్టపడేది కాదు.

ప్రస్తుత అనుభవం దృష్ట్యా బ్రిటిష్ కాలంనాటి ఈ పాత రెగ్యులేటర్‌లన్నిటి పరిస్థితిని సమీక్ష చేయాల్సిన అవశ్యకత ఏర్పడుతుంది.

సీతానగరం వైపున ఉన్న రెగ్యులేటర్ పరిస్థితి కూడా బాగాలేదని వెంటనే పెద్ద ఎత్తున మరమ్మతు చేయాల్సివున్నదని ఇరిగేషన్ సర్కిల్ అధికార్లు ప్రభుత్వానికి వ్రాశారు. అలాగే కృష్ణా తూర్పు డెల్టా [illegible] వలసి వుంది. ఇది కూడా బాగా పాతబడిపోయి ఎప్పుడో పని చెయ్యటంలేదని ఇక్కడి అధికార్లు భయపడుతున్నారు.

పరిస్థితి ఇలా ఉండగా ప్రస్తుతం ఒక ప్రధానమైన చిక్కుఒకటి వున్నది. ఫర్మర్ కేంద్రానికి నీటి సరఫరాకునాను ప్రకారం బ్యారేజీనుండి 12అడుగుల నీటిమట్టం తగ్గకుండా మామూలు వున్నందున రెగ్యులేటర్‌ల స్థితిని తెలుసుకోనేందుకుగాని, బ్యారేజీ వద్ద నీటి లోపల పరిశీలించేందుకుగానీ వీలుపడకుండా పోతున్నది.

అసలు ఇంతటి పేద్దపు నీటి నిర్మాణాలతో అనుసంధానం కలిగివున్న కృష్ణానది నుంచి నీటి మట్టాన్ని పెచ్చుగాఉంచుతూ ఫర్మర్ కేంద్రానికి నీటి సరఫరాకు అంగీకరించడమే పెద్ద పరిపాటని కూడా ఇరిగేషన్ అధికార్లు భావిస్తున్నారు.

నీటిమట్టంలో నిమిత్తం లేకుండా ఫర్మర్ కేంద్రానికి వేరే సంపులద్వారానాగాని, మరో పద్ధతిలోనాగానీ నీటి సరఫరా ఏర్పాటు చేసుకొనవలసిన సమయం ఆసన్నమైనదని ఇరిగేషన్ అధికార్లు భావిస్తున్నారు.

బ్యారేజీలో నుంచి మొత్తం రెగ్యులేటర్‌ల స్థితిని పరిశీలించడం ఇంకా ఏ మాత్రం జాప్యం చేసినా సుమారు 12 లక్షల ఎకరాల పేద్దం గలిగిన ఈ ప్రాంతం భవిష్యత్తులో వెలగాటమాడటమే అవుతుందని కూడా పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

అనంతపురం అవసరాలు: కమీషనర్‌కు మహజరు

అనంతపురం, ఆగస్టు 25

అనంతపురం నవభారత్ యువజన సంఘం పట్టణానికి సంబంధించిన సమస్యలను పత్రికాపేజీ మునిసిపలు కమిషనర్ సమర్పించారు. వారి కోర్కెలలో ప్రధానమైనవి: వాగిరెడ్డికాలనీ, ఇందిరా నగర్, మహాత్మాగాంధీనగర్, చైతన్య నగర్, యువజనకాలనీలయందు వీధి దీపాలు, త్రాగునీరు మరుగుదొడ్లు, 4 5వ వార్డు ప్రజలకు మైన్ పైప్‌లైన్ వేసి నీటి సరఫరా, సోమనాథ్‌నగర్ వంకకు వంతెన. 5 వ వార్డు ప్రాథమిక పాఠశాల 3వ వార్డు కాంతారావు మ్యాటుకి మరమ్మత్తు, పిడుగంటివీధి ప్రజలకు వట్టాల పంపిణీ, ప్లానుమంజూరు, నీటి వసతి మొదలయిన పనులు చేయించాలని కోరాయి.

పై కోర్కెలపత్రాన్ని సమర్పించగా మునిసిపలు కమీషనర్ పరిశీలించి త్రాగునీరు మరుగుదొడ్డికి కంట్రాక్టర్లకు పర్మిట్ ఆర్డర్లు ఇచ్చామనీ, వీధిదీపాలు త్వరలోనే వేయిస్తామనీ, వట్టాలమంజూరుకై హైదరాబాదుకు పంపామని తెలిపారు. మిగిలిన విషయాలను కూడా త్వరలోనే చేపడతామని "నవభారత్ యువజన సభ్యులకు" హామీ ఇచ్చారు.



స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

బంటనపల్లి

ఆదోని ఆగస్టు 25:

బంటనపల్లి గ్రామ పాఠశాలలో గ్రామ సర్పంచు శ్రీ బి. రంగన్న జండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను శ్రీ కే. శివప్ప విద్యార్థులయందు క్రమశిక్షణ సత్యశీలతను గురించి ఉపన్యసించు శ్రీ బి. లింగన్న మాట్లాడారు ముఖ్య ప్రతిపాదనను అహ్వానం పలుకుతూ ప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర్య పీఠికను సంస్మరిస్తూ, పందవ సమర్పణ చేశారు.

ఆదోని

ఆదోని మునిసిపల్ సెకండరీ స్కూళ్ళు మునిసిపలు ఆఫీసు సిబ్బంది సంయుక్తంగా స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకోవడం జరిగింది. మునిసిపల్ చైర్మన్ హైస్కూళ్లు హెడ్మాస్టరు శ్రీ ఓ. కృష్ణమూర్తి గారు ప్రముఖులకు ఆహ్వానం పలుకగా యస్. వి. సి. కేడెట్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. యస్. సి. సి. కేడెట్ల సైనిక వందనాన్ని కమీషనరు ఇన్ చార్జి శ్రీ బి. నాగభూషణం స్వీకరించారు.

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ కిటా కృష్ణప్ప కమీషనరు డా. నాగభూషణం పైన చేస్తను శ్రీ హిందూ మలి యం. షా ప్రసంగించారు.

మాధవరం

యమ్మిగనూరు తాలూకా మాదవరం గ్రామంలో యం. యల్. ఎ. శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది.

ఈ సందర్భాన గురుపార్శ్వాన సంస్కృత విద్యాపీఠం ఆచార్యులు శ్రీ గిరిరాజాచార్లు క్రొత్తగా నిర్మించిన పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యం. వరప్పరెడ్డి స్వాగత సన్మాన పత్రాన్ని సమర్పించారు.

యం. యల్. ఎ. శ్రీ కే. ఆర్. హనుమంతరెడ్డి ప్రసంగించారు.

సమితి బి. డి. వో శ్రీ హుసేన్ పాల్ రైతుల కోర్కెల తీర్పులకు హామీ ఇచ్చారు.

తాళోలిండ ప్రాథమిక్ రైతు మహాసభ అధ్యక్షులు శ్రీ యం. భీమరావు కుదికాలువను సాధించుటలో రైతుల సహకారాన్ని అర్థించారు.

పాఠశాల కట్టడమునకు రు 15వేలు విరాళ మిచ్చిన శ్రీ తు. హనుమంతప్పను సన్మానించారు.

శ్రీ బి. విజయేంద్ర ఆచార్యవందన సమర్పణ చేశారు. శ్రీ తు. హనుమంతప్ప అతిథి గ్రామాభివృద్ధి సంఘం ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ యం. నరసరెడ్డి (అధ్యక్షులు) శ్రీ వి. గోపాలరెడ్డి (ఉపాధ్యక్షులు) శ్రీ బి. విజయేంద్రాచార్య (కార్యదర్శి) శ్రీ కే. పిరినగౌడు (కోశాధికారి). శ్రీ తు. ఘన్న. శ్రీ కే. అంజిన్న శ్రీ కె. అనంతచారి శ్రీ తిమ్మన్న శ్రీ కే. నరసన్న (మెంబరుగ) గ్రామాభివృద్ధి సంఘానికి ఎన్నుకొన్నారు.

★ మా హృదయపూర్వక శుభాకాంక్షలు!! ★

మిత్రులు, మా శ్రేయోభిలాషి, కర్నూలుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి గారు విదేశ యాత్రకు

జయలుదేరు సందర్భమున మా హృదయపూర్వక శుభాకాంక్షలు!

1) శ్రీ కె. ఇ. మాదన్న, మాజీ ఎం.ఎల్.ఏ. మరియు మాజీ ఎం.ఎల్.సి., కర్నూలు జిల్లా బలహీనవర్గాల నాయకులు.
2) శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, ఎం.ఏ.ఎల.ఎల.బి., మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు మరియు ఎం.ఎల్.ఏ.
3) శ్రీ కె. రామచంద్రారెడ్డి, కర్నూలు సమితి అధ్యక్షులు.
4) శ్రీ బి. వి. నరసింహారెడ్డి, మద్దూరు నగర్, కర్నూలు.
5) శ్రీ సంజీవరాయుడు, బ్యాంక్ ఉపాధ్యక్షులు.

మరియు బోర్డు డైరెక్టర్లు మొదలగువారు.



శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డిగారి విదేశ యాత్ర సందర్భమున వారి విదేశ యాత్ర జయప్రదం కావాలనే శుభాకాంక్షలతో వారి శ్రేయోభిలాషులు, వారి మిత్రులు...

1) శ్రీ ఎస్. వి. నాగిరెడ్డి, సర్పంచ్ (ఆళ్ళగడ్డ).
2) శ్రీ ఎస్. వి. నర్సిరెడ్డి, సర్పంచ్, కోటకొండ, ఆళ్ళగడ్డ తాలూకా
3) శ్రీ ఎం. మద్దులేటిరెడ్డి, బి. ఏ. బి. ఎల్., పంచాయతీ సమితి అధ్యక్షులు, ఆళ్ళగడ్డ.
4) శ్రీ గోళ్ల నారాయణ [కర్నూలు]
5) శ్రీ వి. పట్టాభి [కర్నూలు]
6) ఎస్. బురానుద్దీన్, ఆంధ్రపత్రిక విలేఖరి, కర్నూలు.
7) టి. రవిప్రకాశ్ & బ్రదర్స్, కర్నూలుజిల్లా యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు మరియు ప్రో॥ హోటల్ రవిప్రకాశ్.

కర్నూలు జిల్లా కో-ఆపరేటివ్ కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి (ఆళ్లగడ్డ) గారు

ఇండియన్ ఫారమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో మా బ్యాంక్ తరపున ఈ నెల 27 వ తేదీన మద్రాసు నుండి బయలుదేరి 1) మద్రాసు 2) కలకత్తా 3) బ్యాంకాక్ 4) హాంకాంగ్ 5) తాయిపై 6) టోకియో 7) మనిలా 8) సింగపూరు మొ॥ పట్టణాలలో విదేశ యాత్ర ముగించుకొని సెప్టెంబరు 11 వ తేదీన మరల మద్రాసు చేరగల సందర్భమున, మా ప్రియతమ చైర్మన్‌గారి విదేశ యాత్ర జయప్రదంగా జరగాలని, వారు విజయవంతంగా ఈ విదేశ యాత్ర ముగించుకొని రావాలని, మా కర్నూలు జిల్లా పాలకవర్గం మరియు ఉద్యోగుల సంఘం తరపున మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుచున్నాము.

కర్నూలు జిల్లా పాలకవర్గం మరియు ఉద్యోగుల సంఘం, కర్నూలు (ఏ. పి.)